కండ్లకు రక్షణ కలిగించి అందమును ఇనుమడింపజేయును.
దర్బారు కాటుక (రిజిస్టర్డు)
దర్బారు కాటుక, తిలకం
... తయారు చేయువారు ...
రాంబీర్ & కంపెనీ, బొంబాయి-4.
ఏజెంట్లు: శ్రీ వెంకటేశ్వర ట్రేడ్ ఏజన్సీస్, విజయవాడ-1 ఫోన్ : 77162

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705021

సంపుటి 26 సంచిక 13 | విజయవాడ 8—5—76 శనివారం | 6 పేజీలు 25 పైసలు

కనబడుటలేదు

కూనాగు రామకృష్ణ పరమహంస, ఎం. ఎస్‌సి. [illegible] 27-4-76 నుండి కనబడుటలేదు. ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

అబ్బాయి! నీకు జరిగినదానికి విచారిస్తున్నాం అమ్మ జబ్బుతో మంచం పట్టింది ఎక్కడ ఉన్నా వెంటనే రావలెను లేదా తెలియపరచిన వచ్చి తీసుకు వెళ్తాం.

పల్నాటివారిపేట, సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. కూనాగు చెంచుసుబ్బయ్య

ఇదీ లోకం

"తలోరకంగా ఉష్ణోగ్రతని రాస్తున్నారు. ఒకళ్ళ టెంపరేచరు ఎండలోదీ, ఒకళ్ళది నీడలోదీ, మరొకరిది ఇంట్లోదీ, ఇంకోరిది ఒంట్లోదీ అయి వుండొచ్చు"

వడగాడ్పువల్ల ఇద్దరు మృతి

ఏలూరు, ఏప్రిల్ 7

ఏలూరు డి సి టి వో ఆఫీసులో అటెండరుగా పనిచేయుచున్న మహమ్మద్ మహీనా (50 సం॥లు) చెక్ పోస్టులో డ్యూటీలో వుండగా వడగాడ్పువల్ల మరణించినాడు.

పెనుగొండ డి. సి. టి. వో ఆఫీసులో రికార్డు అసిస్టెంటుగా పనిచేయుచున్న దాగంటి రామాంజనేయరావు (48 సం॥లు) చెక్ పోస్టునందు డ్యూటీలో వుండగా వడగాడ్పుకొట్టి మరణించారు (వి వి)

రాజకీయ కార్యక్రమాలపై ఆంక్షలు ఎత్తివేత

ఢాకా, మే 6

బంగ్లాదేశ్‌లో మత ప్రాతిపదికపై రాజకీయ కార్యకలాపాలపై వున్న ఆంక్షలను ఎత్తివేస్తూ అధ్యక్షుడు ఉత్తర్వు జారీ చేశారు.

ఈ ఉత్తర్వు మూలంగా రాజ్యాంగంలోని 38 వ ఆర్టికల్ రద్దయిపోయింది.

బహుముఖ ప్రజ్ఞాశాలి సంజీవయ్య:

వర్ధంతిసభలో శ్రీ చావన్ ప్రభృతుల జోహార్లు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 7

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాటిగడ్డవద్ద ఏర్పరచిన పార్కుకి శ్రీ దామోదరం సంజీవయ్య జ్ఞాపకార్థం నాల్గవ వర్ధంతి సందర్భంగా విదేశాంగమంత్రి వై. బి చావన్ నేడిక్కడ అంకితం చేశారు.

పార్కు ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యీ సభకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహించారు.

తమిళనాడు గవర్నరు శ్రీ కె కె షా, కేంద్ర పౌర సరఫరా, పునరావాస శాఖ మంత్రి శ్రీ రాంనివాస్‌మిర్ధా, కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ వెంకటస్వామి, ఒరిస్సా మాజీ గవర్నరు శ్రీ అక్బర్ అలీఖాన్, శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య, రాష్ట్రమంత్రి వర్గ సభ్యులు, లెజిస్లేటరు పలువురు అధికారులు, అనధికారులు సభకు హాజరయ్యారు.

హైదరాబాద్ విమానాశ్రయానికి దగ్గరలో గల ఈ పార్కులోని సంజీవయ్య సమాధిని పాలరాతితో అందంగా నిర్మించారు.

ఈ సందర్భంగా శ్రీ చావన్ ప్రసంగిస్తూ అనాదిగా బాధలకు గురి అవుతున్న సాంఘికం [illegible] నూతన శక్తిగా రూపొందుతున్న తరుణంలో శ్రీ సంజీవయ్య అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పని చేశారు. వారు నాయకులుగా వున్నప్పటికీ నిరాడంబరంగా, తన ఆశయాలకు అంకితమైన వ్యక్తిగా పేరు పొందారని అన్నారు.

ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక పథకం ఉద్దేశాలు సంజీవయ్య ఆశయాల పరిపూర్తికి దోహదం కల్పిస్తుందని శ్రీ చావన్ అన్నారు.

పదవుల కొరకు రాజకీయాలలో జరిగే వ్యవహారాలు మనకు తెలుసు. అనేక పదవులను నిర్వహించిన సంజీవయ్యకు పదవులన్నీ దగ్గరకు వచ్చాయి తప్ప వాటి కొరకు ఆయన వెళ్ళలేదని, అది ఆయనకుగల చెప్పుకోదగ్గ విశేషమని శ్రీ చావన్ అన్నారు.

సంజీవయ్య నాయకుడు, సహచరుడు, నాయకుడు అతనితో నా మొదటి పరిచయం 1960 లో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు జరిగిందని శ్రీ చావన్ తెలియ చేశారు.

దేశం మరొక చరిత్రాత్మకమైన ఘట్టంలో 1970 లో ప్రవేశించినపుడు ఎ ఐ సి సి. అధ్యక్ష పదవిని అలంకరించ వలసిందిగా ఆహ్వానం ప్రధాని పంపారని శ్రీ చావన్ వెల్లడించారు.

శ్రీ షా ప్రసంగం

ప్రజాస్వామికానికి అర్థంలేని క్రమశిక్షణ, భారతదేశంలో చాలాకాలం లోపించిందని, అది అత్యవసర పరిస్థితిలో తిరిగి నెలకొన్నదని తమిళనాడు గవర్నర్ శ్రీ కె కె షా అన్నారు.

శ్రీ దామోదరం సంజీవయ్య స్మారక ఉపన్యాసాన్ని చేస్తూ మహాత్మాగాంధి బాధ్యతల నిర్వహణలో ద్వారా లభించే హక్కు ప్రాధాన్యతను గురించి ఎప్పుడూ నొక్కి చెప్పేవారని, అయితే బాధ్యతలను విస్మరించి హక్కుల కొరకు ప్రాకులాడటం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ప్రజాస్వామికంలో క్రమశిక్షణ విషయాన్ని ప్రస్తావించి అత్యవసర పరిస్థితి ప్రకటనకు సర్వత్రా హర్షం వెలిబుచ్చారని, అత్యవసర పరిస్థితి ప్రకటించి వుండకపోతే ద్రోహం చేయడం అయివుండునని ఆయన అన్నారు.

శ్రీ సంజీవయ్యతో ఆయనకుగల సన్నిహిత్వాన్ని ప్రస్తావించి ప్రజా జీవితంలో నైతిక విలువల కొరకు ఆయన నిలబడ్డారని, ప్రజలతో కలిసిపోయారని, ఆయన జీవితం ప్రజలకు ఉత్తేజాన్ని కలిగిస్తుందని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రశంస

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ కడు బీద కుటుంబంలో పుట్టి చిన్న వయస్సులోనే అనేక పెద్ద పదవులను నిర్వహించిన వ్యక్తి సంజీవయ్య అని తెలిపారు.

ఆయన నాల్గవ వర్ధంతిరోజున ఈ సభ నిర్వహించాలన్న తన పట్టుదలకు అన్ని విధాల సహకరించి తోడ్పడిన శ్రీ మాదాని బోసుప్ప, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియచేశారు.

సంజీవయ్య ట్రస్టు కమిటీ విరాళాల ద్వారా సేకరించిన మొత్తానికి సమానంగా ప్రభుత్వం గ్రాంటు ఇవ్వడానికి సంసిద్ధంగా వుందని శ్రీ వెంగళరావు ప్రకటించారు. పార్కును పెద్ద ఉద్యానవనంగా, పర్యాటక కేంద్రంగా త్వరలో రూపొందించాలని సూచించారు.

అంతకుముందు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. [illegible]రెడ్డి స్వాగతం పలికారు. స్మారకనిధి వసూళ్లు కనీసం రు 4 లక్షలు సేకరిస్తామని ప్రకటించారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి వర్ధంతి సందర్భంగా పంపిన సందేశాలను సంజీవయ్య చదివి వినిపించారు.

జాతి నాయకులలో సంజీవయ్య ఒకడుగా చెప్పుకోవచ్చని మంత్రి శ్రీ ఆర్. ఎం. మిర్ధా తెలియచేశారు. సంజీవయ్య స్మృతికి నిజమైన శ్రద్ధాంజలి ఘటించాలంటే, ఆయన ఆశయాల పరిపూర్తికి కృషి చేయాలని చెప్పారు.

రాజకీయ నాయకులలో ఒక ప్రత్యేకతను సంపాదించిన వ్యక్తి అని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దళ్లా సుబ్బారాయుడు తెలియచేశారు. ఆయన జ్ఞాపకార్థం అతిత్వరలో నిర్మాణం పూర్తిచేస్తామని ప్రకటించారు.

సంజీవయ్య ప్రజ్ఞాశాలి వ్యక్తిగాదు సంస్థ అని సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అన్నారు.

స్వంత కృషివల్ల ఆయన పైకి వచ్చి హరిజనులకు దళితవర్గాల ప్రజలకు సేవ చేసిన చిత్తశుద్ధిగల వ్యక్తి అని అన్నారు.

రాష్ట్రంలో భూసంస్కరణల పరిమితి చట్టాన్ని ప్రథమంగా ప్రవేశపెట్టిన ఘనత సంజీవయ్యకే దక్కిందన్నారు.

సంజీవయ్య ఆశయాలు ప్రధాని ప్రకటించిన ఆర్థిక పథకంలో ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయని కేంద్ర మంత్రి శ్రీ వెంకటస్వామి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం సంజీవయ్య పేరుతో స్మారక తపాలా బిళ్ళను ముద్రించాలని మత్స్యశాఖ మంత్రి శ్రీ మునిస్వామి విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ కె బి. నరసప్ప ప్రసంగిస్తూ సంజీవయ్య సేవలను కొనియాడారు.

వర్ధంతి సందర్భంగా డా॥ శివారెడ్డి పేదలకు అన్నదానం చేశారు.

డా॥ దాశరథి జానకీ కావ్యగానం చేశారు.

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ నరేంద్ర లూథర్ వందన సమర్పణతో సభ ముగిసింది.

అతిథులు అనేకమంది పార్కు ప్రాంగణంలో మొక్కలను నాటారు.

స్మారక నిధికి ప్రారంభోత్సవం

కీ॥ శే॥ సంజీవయ్య స్మారకార్థం ఏర్పాటుచేసిన నిధికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, పలువురు ప్రముఖుల సమక్షంలో నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ స్మారకనిధికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షులు, శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య ఉపాధ్యక్షురాలు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎ ఐ సి సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి రాజు అధ్యక్షత వహించారు.

కీ॥ శే॥ సంజీవయ్య ఆశయాలను నెరవేర్చటానికి తద్వారా దారిద్ర్యంనుండి దళితవర్గాలను, పేద ప్రజలను సముద్ధరించటానికి ఈ ట్రస్టు కృషి చేయగలదని ముఖ్యమంత్రి అన్నారు.

ట్రస్టు సభ్యులు శ్రీ కె ఎల్. ఎన్.

(మిగతా 4 వ పేజీలో)

ఎలుకజాతి విపత్కరం

హైదరాబాదు, మే 7

ఎలుకజాతి మనదేశ వ్యవసాయ ఉత్పత్తుల్లో ఆరు శాతం తింటున్నది. పంటలను ఎరువులను నష్టపరుస్తున్నవి. ప్లేగు, టైఫాయిడ్ లాంటి 30 రకాల జబ్బులు మనుషుల జబ్బులను వ్యాపింపచేస్తున్నది.

తమ అంచనాలను మూర్చకొనడంలో సిద్ధహస్తులైన ఈ నేరస్తులు వర్షాకాలానికి తగిన ఆహార ధాన్యాలను నిల్వ చేసుకుంటాయి.

ఈ విషయాన్ని ఎలుకజాతి అదుపుకై ఇక్కడ ప్రారంభమైన రెండురోజుల జాతీయ కార్యక్రమ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టరు వి. కృష్ణారావు తెలియజేశారు.

ఎలుకలను అదుపులో పెట్టేందుకు ప్రత్యేక శిక్షణ యిస్తున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కేంద్ర వృక్ష సంరక్షణ శిక్షణా సంస్థలు ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

అత్యవసర పరిస్థితి అనంతరం ఏర్పడిన క్రమశిక్షణ అప్రమత్తత వాతావరణంలో తిరిగి అలసత్వం

రాయలసీమ అగ్నిప్రమాదాల్లో 11 మంది సజీవ దహనం

హైదరాబాదు, మే 6

రాయలసీమ గ్రామాల్లో నిన్న మొన్నా జరిగిన అగ్ని ప్రమాదాలవల్ల 11 మంది మరణించారు. ముగ్గురు గాయపడ్డారు. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగిందని పోలీసు కేంద్ర కార్యాలయానికి నేడిక్కడ అందిన సమాచారం తెలుపుతోంది.

కడపజిల్లా పెండ్లిమర్రి గ్రామంలో 5 వ తేదీ రాత్రి జరిగిన ప్రమాదంలో ఐదుగురు సజీవదహనమయ్యారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

ఇదే జిల్లా అరవపల్లి గ్రామంలో 4 వ తేదీన జరిగిన ప్రమాదంలో 27 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఒక స్త్రీ మరణించింది. ఒక టిన్నర లక్షల రూపాయల ఆస్తి నష్టమయింది. ఈశ్వరమ్మ అనే మహిళ వంట చేస్తుండగా నిప్పు అంటుకుని మంటలు లేచాయి. ఆ మంటల్లో చిక్కుకుని ఆమె మరణించింది.

నందిమండలంలో

కడపజిల్లా గ్రామమైన నంది మండలం గ్రామంలో ఈ నెల 4 వ తేదీ రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు వందల గుడిసెలు దగ్ధమై నలుగురు స్త్రీలు, ఒక బాలుడు చనిపోయారు.

ఈ అగ్ని ప్రమాదంలో 150 గొర్రెలు కూడా చనిపోయాయి. మొత్తం ఆస్తి నష్టం అంచనా మూడు లక్షలు.

అగ్నిప్రమాదానికి గురైనవారంతా పేదలు, వెనుకబడిన తరగతులవారే. అదే ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ శివరామిరెడ్డి, రైతుసంఘ నాయకులు శ్రీ పాలెం చెన్నారెడ్డి ఈ సమాచారం తెలియగానే ఆరవ తేదీ ఉదయం అక్కడికి వెళ్ళి అగ్ని బాధితులను పరామర్శించారు.

ఆదేరోజు వారు కడపకు చేరుకొని జిల్లా రెవిన్యూ అధికారిని కలుసుకొని ప్రమాద తీవ్రతను వివరించి సహాయం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. శక్తివంచన లేకుండా సహాయం చేయగలనని అధికారి హామీ యిచ్చారు.

పేద ప్రజల ఉద్ధరణకు 20 అంశాల కార్యక్రమాన్ని అమలు పరుస్తున్న ఈ సమయంలో అగ్ని బాధితులపట్ల సానుభూతితో వుండి వారికి తగు సహాయంచేసి పునరావాస సౌకర్యాలను కలుగజేయాలని శ్రీ శివరామిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కరీంనగర్ జిల్లా హాజవరంవద్ద నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో 12 పెంకుటిళ్లు, 12 పాకలు, 1 పశువుల కొట్టాలు దగ్ధమయ్యాయి.

లక్ష రూపాయల ఆస్తి నష్టమై ఉంటుందని అంచనా. నాలుగు పశువులు మంటల్లో మసి అయ్యాయి.

ఇళ్ళు తగలబెడుతున్నట్టు పోలీసుల అనుమానం

కర్నూలు జిల్లా పుసులూరు గ్రామంలో 4 వ తేదీ మధ్యాహ్నం అగ్ని ప్రమాదంలో 67 పాకలు బూడిద పాలయ్యాయి.

55 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగింది

సీతారాముడు అనే మూడేళ్ళ బాలుడు ఈ మంటల్లో సజీవదహనమయ్యాడు. దురుద్దేశ పూర్వకంగా ఇళ్ళు తగలబెడుతున్నట్లు అనుమానిస్తున్నారని పోలీసు ప్రకటన పేర్కొంది.

ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 7

అత్యవసర పరిస్థితి అనంతరం ఏర్పడిన క్రమశిక్షణ అప్రమత్తత వాతావరణంలో తిరిగి అలసత్వం ఏర్పడిందని, పరిపాలనను పటిష్ఠవంతంగా వుంచేందుకు పర్యవేక్షణ నిఘా అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశంలో అన్నారు.

హాజరీలోనూ సకాలంలో పనికి హాజరు కావడంలోనూ, సమగ్రతలోనూ మాత్రమే కాకుండా పని పరిమాణం పైనా నాణ్యత పైనా విస్తృతంగా నిఘా అవసరమని ఆమె అన్నారు.

సంస్కరణలు, సామర్థ్యం కేంద్రంలోనైనా, రాష్ట్రంలోనైనా కేంద్ర కార్యాలయాలకు మాత్రమే పరిమితం కాకూడదు. ఇవి క్షేత్రస్థాయిలోని స్థానిక యూనిట్లకు కూడా చేరాలని ఆమె అన్నారు.

అత్యవసర పరిస్థితి అనంతరం రెండవ సారి జరుగుతున్న ఈ రెండురోజుల సమావేశానికి కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి శ్రీ బి. డి పాండే అధ్యక్షత వహించారు

వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా 20 అంశాల కార్యక్రమం అమలు పర్యవేక్షణను అజమాయిషీ చేసేందుకు ఒక సంధాన విభాగాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనను ప్రధాని హర్షించారు.

శాంతి, స్నేహ ఉద్యమ కార్యకర్తల అధ్యయన శిబిరం

ఈనెల 10 నుండి గిద్దలూరులో

హైదరాబాదు, మే 6

శాంతి, స్నేహ, సంఘీభావ ఉద్యమ కార్యకర్తల రాష్ట్రస్థాయి అధ్యయన శిబిరం ప్రకాశంజిల్లా గిద్దలూరులో ఈనెల 10నుండి 13 వ తేదీవరకు జరుగుతుంది.

రాష్ట్ర ఇస్కస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పద్మావతిశాస్త్రి, రాష్ట్ర శాంతి, సంఘీభావ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. నాగేశ్వరరావు, ఇండో-జి.డి.ఆర్. ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఈశ్వరరావు నేడిక్కడ ఒక ప్రకటనలో పై విషయం తెలిపారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి కనీసం 400 మంది ఈ శిబిరానికి హాజరు కాగలరని భావిస్తున్నట్లు వారు చెప్పారు.

కలరావల్ల ఇద్దరు మృతి

తాడిపత్రి, మే 6

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో మూడురోజులుగా కలరా వ్యాపించింది. ఇప్పటికే 16 మంది జనరల్ హాస్పిటల్‌లో చేరి కోలుకొంటున్నారు. వ్యాధి సోకిన వారిలో ఇద్దరు మరణించారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వ్యాధి వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. డాక్టరు సుబ్బయ్య అత్యంత శ్రద్ధవహించి పనిచేస్తున్నారు

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 7

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 113 ఫారన్‌హీట్ డిగ్రీలు.

సెకండరీస్కూల్‌విద్యార్థులకు 500 స్కాలర్‌షిప్‌ల పథకం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మే 7

గుర్తింపు పొందిన రెసిడెన్షియల్ సెకండరీ స్కూళ్లలో భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్‌ల పథకం కింద 500 స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు కోరబడ్డాయి.

[illegible] అంశాలపై కోటలు పోగా నెలకు రు 500 కు ఆదాయం మించకుండా ఉన్న తల్లిదండ్రుల పిల్లలకు ప్రతిభ-ఆర్థిక పరిస్థితి ప్రాతిపదికగా ఈ స్కాలర్‌షిప్‌లు ఇస్తారు. ప్రాథమికపరీక్షలో వారి ఫలితాల ప్రాతిపదికగా రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన సిఫార్సులనుబట్టి ఈ స్కాలర్‌షిప్‌లు ఇస్తారు. 1977 అక్టోబర్ 1 నాటికి 11-12 సంవత్సరాలున్న పిల్లలను అఖిలభారత స్థాయిలో పరీక్షిస్తారు. పరీక్ష ఇంగ్లీషు, హిందీ లేక మరేదైనా గుర్తింపు పొందిన ప్రాంతీయ భాష అభ్యర్థి ఇష్టాన్ని బట్టిలో ఉంటాయి.

12 ఏళ్ళ పాటు విద్య పరకూ స్కాలర్‌షిప్‌లు వర్తిస్తాయి. ఎంపిక చేసిన వారందరికీ పూర్తిగా స్కూలు ఫీజు అన్నీ (తిరిగి ఇవ్వని నిర్బంధ ఛార్జీలతోసహా) చెల్లిస్తారు. ఇవికాక నెలకు రు. 250 ఆదాయంలోపు వచ్చేవారి బిడ్డలకు ఖర్చుల నిమిత్తం డబ్బు, స్కూలు యూనిఫారంతోసహా బట్టల అలవెన్సులను ప్రభుత్వం నిర్ణయించిన రేట్లమేరకు ఇస్తారు. వీరికి ప్రయాణం ఖర్చులు కూడా వస్తాయి.

నియమిత పత్రాల పై దరఖాస్తులు చేయాలి. డి. పి. ఐ. వద్ద ఇవి లభిస్తాయి. దరఖాస్తులు పంపేందుకు గడువు 1976 జూన్ 15

గంగా వంతెన పునాదికి బీటలు

దర్యాప్తుకు కమిషన్ నియామకం

పాట్నా, మే 6

పాట్నా సమీపంలో రు. 31 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న గంగా వంతెన పునాది బీటలు వారటంపై దర్యాప్తు జరిపి, పరిష్కార చర్యలను సూచించేందుకు బీహారు ప్రభుత్వం నేడు ఉన్నతాధికార సాంకేతిక దర్యాప్తు కమిటీని నియమించింది.

రూర్కీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జై కృష్ణ ఈ కమిటీ అధ్యక్షులుగా వుంటారని ముఖ్యమంత్రి శ్రీ జగన్నాధ మిశ్రా పత్రికల వారికి చెప్పారు.

ఇటలీ భూకంపంలో 128 మంది మృతి

రోమ్, మే 7

ఇటలీ ఉత్తర ప్రాంతంలో గతరాత్రి సంభవించిన భూకంపంలో 128 మంది మరణించినట్లు మరో వందమంది ఆచూకి తెలియటం లేదని దేశీయాంగ మంత్రిత్వశాఖ నేడు ఉదయం ప్రకటించింది.

మృతులకు సంబంధించిన పూర్తి వివరాలు అందలేదు. భూకంపంవల్ల వందలాది ప్రజలు గాయపడ్డారు.

యుడినే రాష్ట్ర రాజధానికి ఉత్తరంగా సంభవించిన అగ్నిప్రమాదంలో భారీనష్టాలు జరిగాయి.

ప్రియూలి ప్రాంతంలో భూమి కంపిస్తుండగా భయకంపితులైన వేలది ప్రజలు వీధుల్లోకి వచ్చారు.

మధ్య దక్షిణ యూరప్ ప్రాంతాలలో సంభవించిన ఈ భూకంపంవల్ల భారీనష్టాలు కలిగినట్లు రాయిటర్ తెలిపింది. వెనిస్ ప్రాంతంలో అనేక యిళ్ళు కూలిపోయాయని ఫలితంగా అనేకమంది మరణించి వుండవచ్చునని తెలుపుతోంది.

యుడినే సమీపంలో గల బుయియాలో యిల్లు కూలిపోవటంతో ఒక ఉన్నతాధికారి మరణించాడని, అనేకమంది ఆచూకి తెలియటం లేదని పోలీసులు చెప్పారు.

ఇటలీతో పాటు ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ ఆస్ట్రియా, చెకోస్లొవేకియా, యుగోస్లావియాలలో కూడా భూకంపన సంభవించిందని అమెరికాలోని భూప్రకంపనలను నమోదుచేసే కేంద్రం తెలిపింది.

ఇటీవలి కాలంలో ఇంత పెద్ద భూకంపం సంభవించలేదని ఆ కేంద్రం తెలిపింది.



జౌళికార్మికుల్లో రొమ్ముపడిశం వ్యాధితీవ్రత

నివారణా చర్యలపై లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 7

జౌళి కార్మికులు రొమ్ము పడిశం జబ్బుకు గురికావటాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా భారత కాటన్ మిల్లుల ఫెడరేషనును కేంద్ర ప్రభుత్వం కోరింది.

వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ వి. పి సింగ్ నేడు లోక్‌సభలో యీ విషయాన్ని ప్రకటించారు.

స్పిన్నింగ్, వీవింగ్ శాఖలలో పని చేసే కార్మికులు ఎక్కువగా యీ జబ్బుకు గురవుతున్నారు. ప్రత్తిలో పీచును, దూళిని తగ్గించటంద్వారా యీ జబ్బును అరికట్టవచ్చును.

కార్మికుల భీమా కార్పొరేషన్ 1972-73 నిర్వహించిన సర్వేలో ప్రతి వెయ్యిమందికి 261 మంది యీ వ్యాధికి గురవుతున్నట్లు తెలింది. 1974 -75లో ప్రతి వెయ్యిమందిలో 250 మంది యీ జబ్బుకు గురయినట్లు వెల్లడియైంది అని శ్రీ సింగ్ తెలిపారు.

57 మంది కట్టు బానిసల విడుదల

బెంగుళూరు, మే 6

కర్నాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ జిల్లాకు చెందిన 6 గ్రామాలలో ఇటీవల 57 మంది కట్టుబానిసలను విడుదల చేయటం జరిగింది

జిల్లా అధికారులు రు. 26 వేల తాకట్టు వస్తువులను విడిపించి యజమానులకు అప్పగించారు.

THE ANDHRA BANK LTD

అధిక సేవకు, అత్యుత్తమ సేవకు అంకితమైన
ఆంధ్రా బ్యాంక్
414 వ బ్రాంచిని
కృష్ణాజిల్లా, భూషణగుళ్లలో
(శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఆవరణలో)
శనివారం, మే 8 వ తేదీన ప్రారంభిస్తున్న విషయం తెలుపడానికి సంతోషిస్తున్నాం!
పార్లమెంటు సభ్యులు ఆంధ్రా బ్యాంకు డైరెక్టరు
శ్రీ పరాగంటి అంకినీడుగారు ప్రారంభోత్సవం జరుపుతారు
గ్రామాలకు అధికంగా బ్యాంకు సౌకర్యాలు కల్పించేటందుకు
త్వరలో
కృష్ణాజిల్లాలో ఈ క్రింది 23 గ్రామాలకు 'సంచారశాఖ'లను ఏర్పాటు చేస్తున్నాం:

పామర్రు కేంద్రం	గుడివాడ కేంద్రం	చలపల్లి కేంద్రం
1. పెదసనగల్లు	9. ఎలమర్రు	17. కొడాలి
2. భట్ల పెనుమర్రు	10. జమిగొల్వేపల్లి	18 చిట్టూర్పు
3. కురుమద్దాలి	11 తమిరిశ	19 మోపిదేవి
4. పెదముద్దాలి	12. రుద్రపాక	20 పెదప్రోలు
5. కనుమూరు	13. గురజ	21 మాజేరు
6 జుజ్జవరం	14 పాలుకొండ	22 తూర్పులంకపల్లి
7 పసుమర్రు	15 మోటూరు	23 మంగళాపురం
8. పెరిసేపల్లి	16 కొండపాడు	

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
కేంద్ర కార్యాలయం: సుల్తాన్‌బజార్, హైదరాబాదు
యస్ నాగరాజన్
జనరల్ మేనేజర్.
ఓ. స్వామినాథరెడ్డి
చైర్మన్.

విశాలాంధ్ర

1976 8 మే శనివారం

బహుళజాతి కార్పొరేషన్ల కబంధహస్తాలు

బహుళజాతి కార్పొరేషన్లు ప్రత్యేకంగా అమెరికాకు చెందిన కార్పొరేషన్లు ప్రపంచ వ్యాపితంగా ముఖ్యంగా భారత దేశంలాంటి వర్ధమాన దేశాలలో అతి ప్రమాదకరమైన విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని, యీ దేశాల ఆర్థిక జీవనంపై తమ కబంధ హస్తాలను విస్తరిస్తూ ఆర్థిక వ్యవస్థను డొలుచుక తినడంతో పాటు రాజకీయ రంగంలో కూడా దుష్ట పన్నాగాలనుపడిగడుతున్నాయనీ కాబట్టి ప్రభుత్వం అప్రమత్తతతో మెలిగి ముంచుకొస్తున్న యీ విపత్తును నిరోధించాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీ మొన్న లోక్‌సభలో ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని అన్ని పక్షాలవారు బలపరుస్తూ ప్రసంగించారు. తీర్మానానికి పరిశ్రమల, పౌరసరఫరాల మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ సమాధానం చెబుతూ విచ్ఛిన్న కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు రుజువైతే అలాంటి కార్పొరేషన్లను నిషిద్ధపు జాబితాలో వుంచుతామని ప్రకటించారేకాని వాటిని మన జాతీయ ఆర్థిక వ్యవస్థనుండి తొలగిస్తామని హామీ యివ్వలేకపోయారు. పైగా బహుళజాతి కార్పొరేషన్లను సాంకేతిక సాయం మాత్రమే అడుగుతున్నామనీ భారతదేశంలోని పెట్టుబడులలో విదేశీ కంపెనీల, కార్పొరేషన్ల పెట్టుబడి చాలా తక్కువేనని చెప్పారు.

కాని పెట్టుబడిదారీ ప్రపంచ ఉపాంగాలుగావుంటూ లాభతృష్ణే ప్రధానంగా చేసుకొని వర్ధమాన దేశాల జాతి మూల్గులను పీల్చుతూ తమకు యిష్టమైన నాయకులను, పార్టీలను అధికారంలో వుంచుతున్న యీ ఆధునిక రాక్షస కంపెనీల, కార్పొరేషన్ల నీచ ప్రవృత్తిని అవగాహన చేసుకొన్న వారెవరూ యింత యీదాలాపాన్ని నిర్లక్ష్యాన్ని ప్రదర్శించరు. సి.ఐ.ఎ.కు సాధనాలుగా ఉపయోగపడుతున్న ఈ "ఆర్థిక ఆయుధాల" ప్రమాదాన్ని తక్కువగాచేసి మాట్లాడరు.

ఈనాడు ప్రపంచ వ్యాపితంగా 200 బహుళజాతి కార్పొరేషన్లు తమ విషవలయాలు నిర్మించాయి. ఇందులో మూడింట రెండు వంతులు అమెరికాకు చెందినవే 80 దేశాలు కలసి చేయగలిగిన వ్యాపారాన్ని 10 పెద్ద కార్పొరేషన్లు చేస్తున్నాయి. వీటి ఆట కొనసాగితే 1985 నాటికి యీ 200 సంస్థలు అంతర్జాతీయ మార్కెట్టును తమ ఆధీనంలోకి తెచ్చుకోగలవని అంచనా వేస్తున్నారు. ఇంత విస్తారంగా వున్న యీ కార్పొరేషన్ల లాభాలకు అంతులేదు.

చిలీలో అధ్యక్షులు అలెండీ ప్రభుత్వాన్ని రక్తపుటేరుల్లో ముంచింది అమెరికాకు చెందిన ఐ టి టి (అంతర్జాతీయ టెలిఫోన్ టెలిగ్రాఫ్ కార్పొరేషన్) ఇదే కార్పొరేషన్‌కు చెందిన రాగి గనులను జాతీయం చేసినందుకు ఆయనపైనా, ఆయన ప్రభుత్వంపైనా యీ విధంగా కక్ష తీర్చుకున్నారు. షెల్ ఆయిల్ కంపెనీకి సంబంధించిన నూనె గనుల జాతీయం చేయడం బంగబంధు హత్యా కారణాలలో ఒకటి. ఇలాంటి హత్యాకాండ ఒకటి రెండు చోట్ల కాదు ప్రపంచం అంతటా జరిగిపోతున్నది.

ఈ కార్పొరేషన్ల అవినీతి చర్యలకు అంతులేదు. తమకు యిష్టంలేని దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం, ప్రధాన మంత్రులతో సహా ఉన్నతాధికారులకు లంచాలు మేపి తమ వ్యాపారాన్ని సాగించడం, దీనికి ప్రత్యక్ష సాక్ష్యం జపాన్ రాజకీయ రంగాన్ని అతలాకుతలం చేస్తున్న లాక్‌హీడ్ విమానాల కుంభకోణం.

ఇలాంటి కుంభకోణాలు అనునిత్యం బయటపడుతుండగా "ఆర్థిక సాయం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి" ముసుగుల క్రింద "తలలుతీసే" హత్యా రాజకీయాలు కొనసాగుతుంటే యీ బహుళ పిశాచ కార్పొరేషన్ల రహస్య మంత్రాంగం కుట్రలకు రుజువులు కావాలనడం, వాటిపట్ల నిమ్మకనీరెత్తినట్లుగా వుండడం ఏమాత్రం క్షంతవ్యంగాదు

పెట్టుబడిదారీ ప్రపంచ నయావలస ఆర్థిక విధానాల అసులులో పావులుగా ఉపయోగపడే యీ కార్పొరేషన్లను మెడబట్టి బయటకు గెంటిననాడే భారత దేశంలాంటి వర్ధమాన దేశాల ఆర్థిక రాజకీయ జీవితంలో కొంత ప్రశాంత పరిస్థితులు ఏర్పడతాయి.

అందువల్ల ఈ బహుళజాతి కార్పొరేషన్లను జాతీయం చేయడం ద్వారా వాటి ప్రమాదాన్ని, పీడను వదిలించుకోవడం అవశ్యం చేయాల్సినపని.

---

5 వ ప్రణాళికాంతం నాటికి ఎరువుల ఉత్పత్తిస్థాయి పెరుగుదల

న్యూఢిల్లీ, మే 6

5 వ ప్రణాళికాంతం నాటికి ఎరువుల ఉత్పత్తి స్థాయి సంవత్సరానికి నత్రజని 30 లక్షల టన్నులు, ఫాస్ఫేటిక్ ఎరువులు 9 లక్షల టన్నులు వుంటుందని భావించబడుతున్నట్లు నేడిక్కడ విడుదలచేసిన రసాయనాల, ఎరువుల మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక తెలుపుతున్నది

31.3.76 లో జరిగిన ఎరువుల ఉత్పత్తిలో 15 లక్షల 35 వేల టన్నుల నత్రజని, 3 20,000 టన్నుల ఫాస్ఫేట్స్ వున్నాయి.

5 వ ప్రణాళికాంతం నాటికి దాదాపు 50 లక్షలటన్నుల నత్రజని,13 లక్షలటన్నుల ఫాస్ఫేట్లుకు సంబంధించి ఎరువుల ఉత్పత్తి శక్తిని పెంపు చేయడానికిగాను పెద్ద ఎత్తున విస్తరణ కార్యక్రమాన్ని ఇప్పుడు అమలు జరుగుతున్నది.

బహుళజాతి కార్పొరేషన్ల జాతీయకరణ:
లోక్‌సభలో ఎస్.ఎం. బెనర్జీ డిమాండ్

న్యూఢిల్లీ, మే 6

ఆర్థిక వ్యవస్థకు ఏమంత ఉపయోగంగాలేని బహుళజాతి కార్పొరేషన్లను జాతీయం చేయాల్సిందిగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్‌లో అనేక రాయితీలను కల్పించిన ప్రయివేటు రంగ పరిశ్రమలపై పారిశ్రామిక వుత్పత్తిలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించేందుకు వత్తిడి తేవాలని ఆయన అన్నారు.

ఆహార వస్తువుల, పారిశ్రామిక ముడి సరకుల ధరలు ఆకాశానికిపోగా వస్తూత్పత్తి పడిపోవడం అంతంత మాత్రంగా వుండడంపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

పారిశ్రామిక పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ పద్దులపై నేడు లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన పైవిధంగా అన్నారు.

అత్యవసర పరిస్థితి దరిమిలా పారిశ్రామిక ఉత్పత్తిలో సాధించిన గణనీయమైనఅభివృద్ధి పట్ల కొంతమంది సభ్యులు సంతృప్తినివెల్లడించారు. గత సంవత్సరంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల నిర్వహణ తీరును ప్రశంసించారు.

కె. వి హాల్దర్ (మా) దేశీయ మార్కెటును అభివృద్ధి చేయాల్సిన అవసరమెంతైనా వుంది,

లీలాధర్ కొటోకి (కాం) తూర్పుప్రాంతంలోని రాష్ట్రాలలో పారిశ్రామికీకరణ పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహించాలి.

పి. వెంకట సుబ్బయ్య (కాం): ప్రాంతీయ అసమానతలు యింకా మిగిలి వున్నాయి గుర్తింపబడిన పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో పటిష్టమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను అభివృద్ధి చేయాలి.

యం. వి దావా (కాం): వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన రాష్ట్రాల మధ్య వ్యత్యాస మున్నందున యీ ప్రాంతాలలో పెరుగుదల రేటు ఆశించిన విధంగా లేదు

సేక్విరా (ఇండి): మానవ శక్తిని లాభదాయకంగా సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ఎక్కువ కార్మికులను చేర్చుకునే పరిశ్రమలను ప్రారంభించాలి.

మాయాదేవరి (ఎ. డి యం కె): ప్రయివేటు రంగం పరిశ్రమలను జాతీయం చేయాలి

కె. సూర్యనారాయణ (కాం): సహకార సంఘాలపై పటిష్టమైన ప్రభుత్వ అదుపు వుండటం అవసరం.

పి. యస్. మహాజన్ (కాం): ప్రభుత్వరంగ పరిశ్రమలు అనుబంధ యూనిట్ల అభివృద్ధిని ప్రోత్సహించాలి.

మంత్రి శ్రీ బి. పి. మౌర్య ప్రసంగం

చట్ట నిబంధనల ననుసరించి, జాతీయ ప్రయోజనాల పరిధిలోనుంచే బహుళ జాతి కార్పొరేషను పనిచేస్తూ ఉన్నదే భారత ప్రభుత్వ విధానమని పారిశ్రామిక పౌర సరఫరాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి పి. మౌర్య తన మంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన చర్చలో జోక్యం చేసుకుంటూ వెల్లడించారు.

బహుళ జాతి కార్పొరేషన్ల బహుముఖ కార్యకలాపాలపై ఇటీవలి వచ్చిన వార్తల పట్ల ఆయన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

బ్యాంకులు, తోటలు, వాణిజ్యంలోను, అవసరమయిన సాంకేతిక పరిజ్ఞానమున్న యితర రంగాలలోనూ విదేశీ పెట్టుబడిని భారత్ అనుమతించబోదని ఆయన స్పష్టం చేశారు.

బీరుట్, మే 5

నేడు నగరంలో ప్రశాంత పరిస్థితులున్నాయని బీరుట్ రేడియో ప్రకటించింది.

మంగుళూరు రేవు అభివృద్ధికి రు. 35 కోట్లు

న్యూఢిల్లీ, మే 6

సంవత్సరానికి 15 లక్షల టన్నుల కుద్రేముఖ్ ముడి ఇనుమును ఇక్కడినుండి ఎగుమతి చేసే దుక్కే మంగుళూరు ఓడరేవును అభివృద్ధి చేయడానికి రూ 35 కోట్లు ఖర్చు అవుతుందని ఓడరేవులు నౌకా రవాణా శాఖా స్టేట్‌మంత్రి శ్రీ హెచ్. ఎం. త్రివేది నేడు లోక్‌సభలో తెలియజేశారు

60 వేల డెడ్ వెయిట్ టన్నుల సామర్థ్యముగల నౌకలకు వీలుగా ఈ రేవును అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. యాంత్రిక సహాయంతో లోడింగ్ చేసే సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ రేవు అభివృద్ధి కార్యక్రమాలలో వినియోగించే డ్రెడ్జర్ల దిగుమతికి కూడా ఆర్డర్లు ఇవ్వటం జరిగిందన్నారు.

మద్రాసులో భూతల ఉపగ్రహ కేంద్రం

మద్రాసులో నిర్మించబోయే భూతల ఉపగ్రహ కేంద్రానికి రు 90 లక్షలకు పైగా ఖర్చుఅవుతుందని కమ్యూనికేషన్స్ డిప్యూటీ మంత్రి శ్రీ జగన్నాథపహాడియా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

దేశ అవసరాలకు ఉపగ్రహ కమ్యూనికేషన్లను వినియోగించుకునేందుకు ఈ కేంద్రం ప్రయోగాలను నిర్వహిస్తుందన్నారు.

---

500 జాతీయ పర్మిట్లు మంజూరు

న్యూఢిల్లీ, మే 6

దేశంలో ఇంతవరకు వస్తువుల రవాణా దార్లకు 500 జాతీయ పర్మిట్లను జారీచేయడం జరిగిందని నేడిక్కడ విడుదల చేసిన అధికార ప్రకటన తెలియజేసింది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 237 పర్మిట్లు. హర్యానా ప్రభుత్వం 200 పర్మిట్లను జారీచేశాయి.

ఇతర భాషల్లో తెలుగుచిత్రాల డబ్బింగుకు ప్రభుత్వసాయం
మద్రాసులో నిర్మాతలకు కేంద్రమంత్రి శ్రీ శుక్లా వెల్లడి

మద్రాసు మే 6

ప్రభుత్వ సాయం కావాలంటూ దక్షిణ భారత చిత్ర నిర్మాతలు "[illegible]" లను సినిమాలను హిందీలోకి డబ్ చేసుకుంటే పెద్ద మార్కెట్ లభిస్తుందని కేంద్ర సమాచార ప్రసారమంత్రి నేడిక్కడ అన్నారు.

తెలుగు, తమిళం, బెంగాలీ నిర్మాతలు చిత్రాలను ఇతర భాషల్లోకి డబ్ చేసి లేదా సబ్ టైటిల్సు వేస్తే, కావాలంటే ప్రభుత్వం సాయం చేయగలదన్నారు.

దక్షిణ భారత నిర్మాతలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. హిందీయేతర సినిమాలకు మార్కెట్ పరిమితంగా ఉంటున్న సిద్ధాంతాన్ని ఆయన ప్రస్తావించారు. మీ నిర్మాతలు తమ గూడునుండి బయటికి రాకపోతే [illegible] హెచ్చరించారు.

హిందీచిత్రాల పాపులారిటీ

దేశంలో 43 శాతం ప్రజలకు హిందీ అర్థమవుతుంది కనుక ఆ చిత్రాలకు పెద్ద మార్కెట్ ఉంది. ఆఫ్రికా, అరబ్ దేశాల్లో ఇవి బహుళ ఆదరణ పొందాయి. భారత్‌నుండి అక్కడికివెళ్ళి స్థిరపడిన వారందరికీ హిందీ రాదు కానీ అక్కడి భారత నృత్యం, కళ, సంస్కృతిని చూడాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. అదే వాటి పాపులారిటీకి కారణం. భాష అంత ప్రధానంకాదు భారత్‌లోని ఏ భాషా చిత్రాన్నయినా విదేశాల్లో చూపించవచ్చునన్నారు.

చిత్రమంతా సెక్సుపొంగించి చిట్టచివరి నీతిబోధలు

జాతీయ నైతిక ప్రమాణాలను పణంపెట్టి సెక్సునీ, హింసనీ ప్రదర్శించి డబ్బు చేసుకునే సంకుచిత ధోరణిలో నిర్మాతలు ఆలోచించ కూడదు. సెక్సు, హింస, తాగుడు మంచివి కావన్న అంశాన్ని సందేశం అత్యధిక చిత్రాల్లో ఉంటున్న వాదనను శ్రీ శుక్లా నిరాకరించారు. సినిమాలో 90 శాతంపైగా తాగుడు, సెక్సు, హింసలను ఘనంగా చూపించి కేవలం 10 శాతంలో అవన్నీ చెడ్డవని చెప్తున్నారు. ఇలాంటివి ఒప్పుకోము. కొంతకాలం దృశ్యాలు ప్రజలమనస్సుల్ని ఆనందింపజేస్తాయి. ఏదిని ఆమోదించలేము. ప్రాంతీయ చిత్రాలు సంతరించుకున్న ఒంటెత్తు దృక్పథాన్ని వదులుకోవాలి

సెన్సార్‌షిప్ అంటే కూరగాయల బేరంకాదు

సెన్సార్‌షిప్‌పై విమర్శలు వస్తున్నాయి. సెక్సు, హింసాకాండ తాగుడును ఘనంగా చూపే సన్నివేశాలను పూర్తిగా నిరాకరించాలని ఆదేశించాం. సెన్సార్‌షిప్‌ అంటేకూరగాయల బేరంకాదు అక్కడ "30 శాతం కోయండి 70 శాతం వదలండి" అని బేరాలు కుదరవు

పరిశ్రమగా గుర్తింపు సాధ్యంకాదు

సినిమా పరిశ్రమను "పరిశ్రమ"గాగుర్తించాలన్న డిమాండ్ ఉంది. కాని దానివల్ల వచ్చే బాధ్యతలు సాధక బాధకాలను నిర్మాతలు గుర్తించాలి. వాళ్ళు ఫ్యాక్టరీ చట్టాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ చెల్లించాలి. సినిమాపరిశ్రమ వినిమయ సరుకుల నేమీ ఉత్పత్తి చేయదు. కనుక దాన్ని పరిశ్రమగా చెప్పలేం అని శ్రీ శుక్లా అన్నారు.

యాంటి బయటిక్స్‌ను విస్తృతంగా వాడటాన్ని తగ్గించేందుకు చర్యలు
లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 6

యాంటి బయటిక్స్‌ను విచక్షణారహితంగా వాడటాన్ని నివారించేందుకు ప్రభుత్వం తగిన ముందు జాగ్రత్త చర్యలను తీసుకున్నదని నేడు లోక్‌సభలో ఆరోగ్య కుటుంబనియంత్రణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ కె యం. ఇషాక్ చెప్పారు.

యాంటి బయటిక్స్‌ను విపరీతంగా వాడినందున అమెరికా తదితర దేశాలలో అనేక మంది మరణించినట్లు వచ్చిన వార్తలపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ భారత్‌లో అర్హతగల మెడికల్ ప్రాక్టీషనర్ మాత్రమే వీటిని వాడమని సలహా ఇవ్వాలని, ఈ మందులను స్వయంగా వాడటాన్ని నివారించేందుకు లేబుల్‌పై హెచ్చరికలు చేయబడినవని ఉత్పత్తిదారులు తప్పుడు ప్రచారం చేసుకోకుండా మందులతో జత పరచిన సాహిత్యాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు.

వీటి వినియోగంవల్ల అమెరికా, తదితర దేశాలలో పలువురు మరణించటం గురించి ప్రభుత్వానికి తెలియదని ఆయన అన్నారు.

వీటివినియోగంవల్ల వేలాదిమంది మరణించటంపై అమెరికా సెనెట్ కమిటీ దర్యాప్తుకు సంబంధించి పత్రికలలో వార్తలు వచ్చాయని ఆయన అన్నారు.

సంపన్న దేశాలతో పోటీకి వర్ధమాన దేశాల కృషి
అంక్టాడ్ సభలో ఫిలిప్పైన్స్ అధ్యక్షుని విజ్ఞప్తి

నైరోబి, మే 6

పారిశ్రామికంగా శక్తివంతమైన దేశాలతో పోటీపడేందుకు వీలుగా తృతీయ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఫిలిప్పైన్స్ అధ్యక్షులు ఫెర్డినాండ్ మార్కోస్ నేడు వర్ధమాన దేశాలకు విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కడ ప్రారంభమైన 4 వ అంక్టాడ్ మహాసభలో సాధారణ చర్చను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

గత ఫిబ్రవరిలో ఫిలిప్పైన్స్ రాజధానిలో జరిగిన 77 దేశాల గ్రూపు సమావేశం ఆమోదించిన మనీలా ప్రకటనను, కార్యాచరణ కార్యక్రమాన్ని మహాసభకు సమర్పిస్తూ, అభివృద్ధిచెందిన, చెందుతున్న దేశాలు ఈ డాక్యుమెంట్సు ఒక సహకార ప్రణాళికగా ఆమోదించగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

సరుకుల వాణిజ్యాన్ని పునర్వ్యవస్థీకరించాలి. దీనికై సమీకృత సరుకుల కార్యక్రమం నిధికి మా దేశం 5 కోట్ల డాలర్లిస్తుంది. ప్రపంచ సరుకుల వాణిజ్యం ప్రాథమిక ఉత్పత్తిదార్ల ఆదాయాన్ని ఈ నిధి కార్యక్రమం స్థిరీకరిస్తుంది.

బాగా వెనకబడిన దేశాల సమిష్టి నిధికి 5 లక్షల డాలర్లిస్తాం. ఇందుకు ఫిలిప్పైన్స్ సిద్ధంగా ఉందన్నారు. అభివృద్ధి లక్ష్యాలు సాధించలేకపోవడం, మన పొదుపు సహాయం తగ్గిపోవడాన్ని మార్కోస్ ప్రస్తావించారు. పేద దేశాల ఋణాల సమీకరణకై జాతీయోత్పత్తికి సంబంధించి తలసరి పెట్టుబడి పన్నును ఆయన ప్రతిపాదించారు.

దీర్ఘకాలంగా అనావృష్టితో, అశ్రద్ధతో ఊరుకుంటే ధనిక పేదదేశాల సంఘర్షణ అనివార్యంగా వస్తుంది. ఈ సంఘర్షణను నివారించాలని అందరం అనుకుంటున్నాం. ఇక్కడి చర్చలు విఫలమయితే పారిస్ చర్చలుకూడా విఫలమవుతాయి.

(ప్రస్తుతం పారిస్‌లో 19 వర్ధమాన దేశాలు, 10 పశ్చిమ దేశాల మధ్య జరగాల్సిన చర్చలను అంక్టాడ్ సభ దృష్ట్యా నెలరోజులపాటు వాయిదా వేశారు.)

అంతులేకుండా జరిగే ఆయుధ వ్యయంపై అంతర్జాతీయ [illegible] వల్ల వర్ధమాన దేశాలకు నిధులు మరింత వచ్చునన్నారు.

అంక్టాడ్ సభలో వర్ధమాన దేశాల ఎజెండాలో ప్రధానాంశాలను అమెరికా విదేశాంగమంత్రి తన సుదీర్ఘ ప్రసంగంలో నిరాకరించారని సమాచార విలేకరి సేతు రామన్ కథనం.

చిత్తూరు, కర్నూల్, నల్గొండ, మహబూబ్‌నగర్ విశాఖ, కరీంనగర్ జిల్లాల్లో పాదయాత్రలు

(విశాలాంధ్ర విలేకరి)

తిరుపతి, మే 6

చిత్తూరు తాలూకా దళం ఏప్రిల్ 28 న రెండవరోజు పాదయాత్ర కార్యక్రమాన్ని పూర్తిచేసింది తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె. రామయ్యనాయుడు నాయకత్వాన యీ దళం మొగిలి వెంకటగిరి, బంగారుపాలెం గ్రామాలు సందర్శించి రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికులను కలుసుకున్నది.

బంగారుపాలెం ప్రాంతాలలో సాగుకు తాయకట్టు పోరంబోకు భూములు, రిజర్వు భూములు 6 వేల ఎకరాలున్నాయని వీటికి పట్టాలివ్వాలని పదేళ్లనుండి కోరుతున్నా పని జరగలేదని, అలాగే మొగిలి వెంకటగిరి గ్రామ హరిజనులు కొందరికి బంజరు భూములు పట్టాలిచ్చారని, కాని తగిన ఆర్థిక సహాయం అందలేదని చెప్పారు. మొగిలిమిట్టూరు గ్రామంలో తెగిపోయిన గండిని చెరువుకట్టు పునరుద్ధరించకపోవడంతో 25 ఏళ్ళ నుండి కోరుతున్నా తగిన చర్యలు తీసుకోలేదని రైతులు విన్నవించారు.

మూడవరోజు పాదయాత్ర కార్యక్రమంలో తాలూకా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి నాయకత్వానదళం పెనుమల్లి, చిట్టిపల్లి గ్రామాలలో పర్యటించింది. యిక్కడ కూడా పాలెగ్గు బంజరు, చెరువు మరమ్మతుల సమస్యలను వ్యవసాయ కార్మికులు, రైతాంగం దళం దృష్టికి తెచ్చారు.

మదనపల్లె తాలూకాలో

మదనపల్లె తాలూకాలో ఏప్రిల్ 28 న పెంచుపాడునుండి పాదయాత్ర ప్రారంభించిన దళం కట్టువాని హరిజనవాడ, ఐరమాక హరిజనవాడ, గొల్లపల్లి, తూర్పుహరిజనవాడ గొట్టువారిపల్లి హరిజనవాడ దేవళంపల్లె హరిజనవాడ, ముంచానవాళ్ళపల్లె హరిజనవాడలు పర్యటించింది.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. రాజన్న నాయకత్వాన పాదయాత్ర జరిపిన యీ దళం గ్రామగ్రామాన సభలు జరిపింది.

ఈ గ్రామాల్లో మంచినీటి సమస్య, బంజరు భూములు, ఇళ్ళస్థలాల పట్టాల సమస్యల గురించి పేద ప్రజలు దళానికి వివరించారు.

ద్రోణాచలం తాలూకాలో

కర్నూలుజిల్లా రైతు సంఘం కార్యదర్శి శ్రీ తరుపుల రామయ్య నాయకత్వాన మారెళ్ళ, రాంకొండ, గ్రామ పార్టీ శాఖలకు చెందిన 18 మంది దళం ఏప్రిల్ 27 నుండి 29 వరకు ద్రోణాచలం తాలూకాలో 42 కిలో మీటర్ల పాదయాత్ర చేసి 10 గ్రామాలు పర్యటించింది.

దాదాపు గ్రామాలన్నింటా మంచినీటికి కటకట వుంది. ఇందిరాపల్లి హరిజనవాడలో మోము పీల్చు నీరు తాగి అనారోగ్యంతో బాధ పడుతున్నారు. తమగొండ్ల గ్రామంలో హరిజనులకు అసలు మంచినీటి బావే లేదు అక్కడి హరిజనులు సాగు చేసుకుంటున్న భూమికి పట్టా లేదు ఎద్దుపెంట గ్రామంలో హరిజనులకు మహిళ్ళ కాదా మాత్రి ఇళ్ళ స్థలాలకు పట్టా లిచ్చినా పట్టాలు తిరిగి తీసుకొని వాటిని [illegible] గురిచేశారు. ఒక హరిజనుని డి. వి. భూమిని గ్రామరెడ్డి పత్తాదుతో మరొకడు మోసంచేసి ఆక్రమించుకొన్నాడు. సలివర్తి అనే గ్రామంలో మంచినీటి బావి లేదు. హరిజనుల బావి అనబడే మురికినీటి గుంట అధ్వాన్నమైన దశలో వుంది.

తమగొండ్ల, ఎద్దుపెంట, రామదుర్గం గ్రామాలలో శ్రీయుతులు పెద్దయ్య, బి. పెద్దయ్య, చంద్రప్పల అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలలో శ్రీ తరుపుల రామయ్య, శ్రీ నారన్న ప్రసంగించారు.

భువనగిరి తాలూకాలో

భువనగిరి తాలూకాలో మొత్తం నాలుగు పాదయాత్రదళాలు పాల్గొన్నాయి.

మొదటిదళానికి శ్రీయుతులు మద్దం రామచంద్రయ్య, ప్రకాశరావు, మోరగాని కొట్టయ్య, బి. కిష్టయ్య నాయకత్వం వహించారు. హరిజనవాడలకువెళ్ళి వారి జీవన పరిస్థితుల గురించి తెలుసుకున్నారు.

ఏప్రిల్ 26వ తేదీన రెండవదళం బయలుదేరి పలు గ్రామాల్లో తిరిగారు గోరవానిగిరి, రత్నపల్లి, [illegible] నాయకత్వాన ఈ దళం వడ్డారగూడెం, రంగాపూర్‌పల్లి, ముత్తిరెడ్డిగూడెం: [illegible] గ్రామాలలో ప్రచారం చేసింది, వ్యాతిమ్మాపురంలో ఊరేగింపు అనంతరం బహిరంగసభ జరిగింది.

శ్రీయుతులు చిగుళ్ల మల్లయ్య, నారాయణ, బరిజెపేరయ్యల నాయకత్వాన మూడవ దళం వెంకంపేటనుండి బయలుదేరింది.

కె కిషన్, బట్టురాం, చంద్రయ్య, గంధంస్వామి, ఎస్. పాపయ్యల నాయకత్వాన నాలుగవదళం భువనగిరినుండి బయలుదేరింది.

హరిజనవాడలో తిరిగి హరిజనుల ఇళ్ళ సమస్య గురించి తెలుసుకున్నారు.

కొంతమంది హరిజనులకు పదేళ్ళక్రితం ఇళ్ళస్థలాలు మంజూరు అయినా స్థలాలు మాత్రం ఇప్పటికీ చేతికిరాని పరిస్థితి పర్యటనలో వెల్లడైంది.

రామన్నపేట తాలూకాలో

నల్గొండ జిల్లా రామన్నపేట తాలూకా కారెళ్ళిలో ఏప్రిల్ 19 వ తేదీన జాతీయ సమితి కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీసీలం రాజశేఖరరెడ్డి గారిచే ప్రారంభించబడి, కె. సంజీవరెడ్డి నాయకత్వంలో బయలుదేరిన పాదయాత్ర దళం తుక్కాపురం, సిరిపురం తుర్కపల్లి, వెల్లంకి, లింగరాజుపల్లి, సర్వాపురం, రాఘవాపురం పాలడుగు, దత్తప్పగూడెం, మునిపల్లి, రాగిబావి, పుల్లాయగూడెం గ్రామాలు పర్యటించి 60 కిలోమీటర్లు ప్రయాణం చేసి తన కార్యక్రమాన్ని పూర్తి చేసింది.

ఈ దళంలో 40 మంది సభ్యులున్నారు.

పాలడుగులో, దుప్పెల్లి, దేశ్ ముఖ్ తన భూములను ఈ సంవత్సరమే అమ్మి, చాలా కాలం క్రితమే అమ్మినట్లు రికార్డు సృష్టించాడని చెప్పారు. మరియు దినకూలి రేట్లు, వ్యవసాయ కార్మికుల జీతాలు పెరుగలేదని చెప్పారు

వెల్లంకిలో జరిగిన బహిరంగసభలో శ్రీ సీలం రాజశేఖరరెడ్డి శ్రీ కె. ప్రభాకర రెడ్డి, శ్రీ కె. రామచంద్రారెడ్డిలు 20అంశాల ఆర్థికకార్యక్రమం గురించి ఉపన్యసించారు.

పాలడుగు, తుక్కాపల్లి, ముశిపట్ల [illegible] వాశిపల్లి, దత్తప్పగూడెం, రాఘవాపురం గ్రామాలలో జరిగిన సభల్లో జిల్లాకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దోర్నె యాదగిరి, తాలూకా కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీజి. యాదగిరి రెడ్డి ఉపన్యసించారు.

ఈ దళంలో తాలూకా సమితి సభ్యులు కె నరసింహారెడ్డి, కె. నర్సయ్య, కె పంతీవరెడ్డి, ఎ. రాంరెడ్డి జి యాదగిరి రెడ్డి, యాస సోమిరెడ్డి, వై మల్లయ్య నాయకత్వం వహించారు

ఏప్రిల్ 26 వ తేదీన మోత్కూరులో జిల్లా సమితిసభ్యులు శ్రీడి సత్తిరెడ్డిగారిచే యాత్రా దళం ప్రారంభించబడింది. ఈ దళంలో 45 మంది సభ్యులున్నారు. వి. విశ్వనాథం గారి నాయకత్వాన బయలుదేరిన ఈ దళంలో తాలూకా సమితి సభ్యులు శ్రీమతి డి నాగలక్ష్మమ్మ, శ్రీ డి. చిన సత్తిరెడ్డి, శ్రీ పి. రామకృష్ణయ్య తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దోర్నె యాదగిరి శ్రీ చంద్ర మౌళిగారలున్నారు.

ఈ దళం మోత్కూరు నుండి బయలు, దేరి ధర్మాపురం, యిటికలాపురం దాచారం, పాటిమట్ల, కొండగడప, తుర్కల [illegible] విస్సాంపల్లి గ్రామాలను పర్యటించి 40 కి మీ ప్రయాణంచేసి తన కార్యక్రమాన్ని ముగించుకొంది.

తెలంగాణా పోరాటంలో నైజాం కిరాతకులచేత ప్రాణాలబలిగొనబడిన దూడిపాల వీరారెడ్డి, మంటా పాపిరెడ్డి. మంటా రాఘవరెడ్డిగార్ల పేరుతో నిర్మించబడిన అమరవీర స్థూపముపై పుష్పాంజలిఘటించి, స్థూపంపై దూడిపాల సత్తిరెడ్డిగారిచే అరుణ పతాకావిష్కరణ గావించబడింది.

రెండు దళాలు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రచారం చేస్తూ గ్రామాలు పర్యటిస్తూంటే, [illegible] ప్రతిగ్రామంలో పేద ప్రజలు అమితోత్సాహంతో ఊరేగింపుల్లో పాల్గొంటూ 20 అంశాల గురించి తెలుసుకోవడానికి అనేక విషయాలు అడిగారు. ఈ కార్యక్రమంపట్ల ప్రజలు ఆసక్తి కనబరుస్తూ అమలుజరపడానికి ఆతృతపడుతున్నారు. వ్యవసాయ కార్మికులు కనీస వేతనాలచట్టం కోరుతున్నారు. భూసంస్కరణలు సత్వరమే అమలుజరపాలని కోరుతున్నారు.

విశాఖ మహిళా దళాల ప్రచారం

విశాఖ జిల్లా మహిళా సమాఖ్య నిర్వహిస్తున్న పాదయాత్ర దళం, విశాఖ మున్సిపల్ ఏరియాలోని ధర్మానగరం, శివాజీపాలెంలో తిరిగి అక్కడున్న 1500 కుటుంబాల పాకలలోని పేద ప్రజలు, స్త్రీలను కలుసుకున్నారు.

ఆరోగ్య కేంద్రాలు, పిల్లలకు స్కూళ్ళు, లైట్లు, మంచినీళ్ళు, మరుగుదొడ్లు, రోడ్లు, లేనందున ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు, స్త్రీలు చెప్పగా పాదయాత్రా దళం నాయకురాలు శ్రీమతి యం. లక్ష్మీభద్రం విన్నారు.

కార్యక్రమానంతరం ధర్మానగరంలోని ఆదిలక్ష్మి మహిళా మండలివారి ఆధ్వర్యాన జరుపబడిన బహిరంగసభకు వందలాది మహిళలు హాజరయ్యారు. జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి బి. యశోద మాట్లాడారు.

శ్రీ పి. సత్యనారాయణ కమ్యూనిస్టు కార్పొరేటరు, పట్నంలో ఆరవరోజు కార్యక్రమంలో భాగంగా, జిల్లా మహిళా సమాఖ్య పాదయాత్ర టీములో మహిళల కార్యక్రమం ముగింపుసందర్భంగా మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, అభివృద్ధి నిరోధ శక్తులు పన్నినే ఎత్తుగడలు, జనసంఘం, ఆర్. యస్. యస్., ఆనంద మార్గ్, ఇతర ఫాసిస్టు, మతోన్మాద, జాతి విచ్ఛిన్నకర రాజకీయ పార్టీల వికృతరూపాలు వివరించారు.

విశాఖ తాలూకా మహిళా సమాఖ్య ఆధ్వర్యాన గత నెల 29 న ఆరవరోజు పాదయాత్ర దళం పట్నంలోని ముస్లిం తాటిచెట్లపాలెం (దొండపర్తి) ఏరియాలోని ప్రజలను కలుసుకున్నారు. ఈ ఏరియా మున్సిపల్ వార్డు నెం. 30 కు లోబడి యున్నది. దాదాపు 150 కుటుంబాల పాకలున్నాయి నివసిస్తున్న జనం 600మంది వుంటారు. పేద వితంతువులు, ముస్లింమహిళలు చెప్పగా దళంవారు విన్న విషయాలు అతి దుర్భర జీవన పరిస్థితులను వ్యక్తపరచాయి.

శ్రీమతి యం. రాజ్యలక్ష్మి ఈ దళానికి నాయకత్వం వహించారు. శ్రీ మహమ్మద్ ఇబ్రాహిమ్ పేటలోని ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ పాదయాత్ర కార్యక్రమం వివరించారు.

అచ్చంపేట తాలూకాలో

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఏప్రిల్ 28 న 40 మందితో అచ్చంపేటలో పాదయాత్ర ప్రారంభించినదళం లింగోటం, ఉప్పునుంతల పర్యటించింది.

హరిజనవాడలలో జరిగినసభలలో శ్రీ కె గోపాలరావు ప్రసంగించారు. శ్రీరి లక్ష్మీపతి యీ దళానికి నాయకత్వం వహించారు.

భూమి తనఖా బ్యాంకులలో అప్పులు, బంజరుకు పట్టాలు, దాపులు, కరెంటు తమకు సమస్యలుగా వున్నట్లు అక్కడి పేదరైతాంగం, హరిజనులు విన్నవించారు.

బోధ్ తాలూకాలో

ఆదిలాబాద్ జిల్లా, బోధ్ తాలూకాలో ఆరు పాదయాత్రా దళాలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నాయి

బోధ్ పట్టణము నుండి బయలుదేరిన దళానికి జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ వి కిశోరరావు నాయకత్వం వహించారు.

ఈ దళం కొంట్వాడ, మర్లపల్లి, బాబెర, పిప్పిరి. కంటెగాం, పట్నాపూర్ గ్రామాలలో తిరిగి 20 అంశాల కార్యక్రమం అమలు అవశ్యకత గురించి వివరించింది.

పాతపట్నం తాలూకాలో

శ్రీకాకుళంజిల్లా పాతపట్నం తాలూకాలో తాలూకా సమితి కార్యదర్శి శ్రీ బిడ్డిక లక్ష్మీనారాయణ నాయకత్వాన ఏప్రిల్ 24 నుండి 28 వరకు మొత్తం 22 గ్రామాల్లో పర్యటించింది.

ఆయా గ్రామాల్లో గిరిజనులు తాము గురిఅవుతున్న దోపిడీ గురించి వివరాలు తెలియజేశారు.

పాదయాత్రల సందర్భంగా గిరిజనులు, గిరిజ నేతలు పార్టీ నిధికి రు. 200 విరాళం అందచేశారు.

ముఖ్యంగా ఇళ్ళ స్థలాలు, బంజరు సమస్యల గురించి వివరాలు సేకరించారు.

కరీంనగర్ తాలూకాలో

కరీంనగర్ తాలూకాలో గతనెల 24 నుంచి 27 వ తేదీ వరకు ముంజంపల్లి, బోరండ్ల, మన్నెంపల్లి, మక్తపల్లి, నల్గొండ, పర్లపల్లి, పోలంపల్లి, మల్లాపురం, చెంజర్ల గ్రామాల్లో పర్యటించిన ఈ పాదయాత్ర దళానికి శ్రీయుతులు బి విఠ్ఠరాం, సి. ఎల్లయ్య నాయకత్వం వహించారు.

కట్టంపల్లి కొమురయ్య, సి. ఎల్లయ్య నాయకత్వాన గత నెల 20, 21, 22, 23 వ తేదీల్లో నాగుల మల్యాల, నర్సింగాపురం, ఆసంపల్లి, గర్మెకుర్తి, హిమ్మత్ నగర్, వెదిర, దేశరాజుపల్లి, కొక్కెర కుంట, కొత్తపల్లి గ్రామాలలో పాదయాత్ర చేసి పేద రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికులను కలుసుకొని వారి సమస్యల గురించి తెలుసుకున్నారు.

మెటుపల్లి తాలూకాలో

కరీంనగర్‌జిల్లా మెటుపల్లి తాలూకాలో 15 గురితో పాదయాత్ర దళమొకటి ఏప్రిల్ 22 న కోరుట్ల పట్టణం నుండి బయలుదేరి సిరికొండ ప్రాంతంలో పర్యటించింది. ఈ దళానికి జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సి. ప్రభాకర్, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కడకుంట్ల గంగారాం నాయకత్వం వహించారు. ఈ ఈ దళం నాలుగురోజుల్లో సుమారు 60 కిలో మీటర్ల పాదయాత్ర సాగించి మొత్తం 16 గ్రామాలుపర్యటించింది. 6 గ్రామాలలో బహిరంగసభలు జరిగాయి. ప్రతి గ్రామంలో పేదకార్మికులు, వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి మరియు పేద రైతులు దళానికి డప్పుల వాయిద్యాలతో స్వాగతం చెప్పారు.

గ్రామాలలో హరిజనులు, వెనుకబడిన వారు యిండ్లులేక బాధ పడుతున్న తీరును దళానికి వివరించారు. హరిజనవాడల్లో ఒక్కొక్క గుడిసెలో నాలుగు కుటుంబాలు సంసారాలు గడుపుతున్న బాధాకరమైన స్థితిని కొన్ని గ్రామాల్లో వివరించారు. వ్యవసాయ కార్మికులకు దినకూలీ, పాలేర్లకు జీతాలు అత్యంత స్వల్పంగా యిస్తున్నారు. ఈ ప్రాంతంలో నీటి పారుదల సౌకర్యాలు లేవు. ముఖ్యముగా బావుల ఆధారంగా వ్యవసాయాలు సాగించాలి. రైతులు యీ సంవత్సరం ధరలు విపరీతంగా పడిపోయిన మూలంగా చాలా బాధ పడుతున్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధికి పొమ్మెన ప్రాజెక్టు, గండిరి ఫూల్ కెనాలులో క్రొత్తగా చెరువు నిర్మాణము మరియు కొహానిపేజవద్ద మాటు నిర్మించాలని రైతులు తమకోర్కెను వ్యక్తపరిచారు.

ఈ దళం 26 వ తేదీన సిరిసిల్ల తాలూకా సరిహద్దు గ్రామం రుద్రంగి చేరుకున్నది వేములవాడనుండి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు నాయకత్వాన బయలుదేరి మూడపల్లి ప్రాంతం పర్యటించిన దళం సాయంకాలం 6 గంటలకు చేరుకున్నది. రుద్రంగి గ్రామ ప్రజలు రెండు దళాలకు ఘనమైన స్వాగతం చెప్పారు. రాత్రికి శ్రీ సి. హెచ్. బాలకిషన్ రావు అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది. సభలో రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ సి. ప్రభాకర్, సిరిసిల్ల తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఆదెప్పు పెంటయ్య పాదయాత్రా దళాల ముఖ్యోద్దేశాన్ని వివరిస్తూ ప్రసంగించారు. తరువాత సిరిసిల్ల ప్రజా నాట్యమండలి వారు "కష్టజీవి" బుర్రకథ చెప్పారు.

కృష్ణా జిల్లా పరిషత్ గన్నవరం ఉన్నత పాఠశాల
సవర్ణోత్సవ ప్రత్యేక అనుబంధం

వివిధ రంగాలలో పేరుగాంచిన ప్రముఖులకు విద్యాబుద్ధులు గరపిన ఉన్నత పాఠశాల

కాళహస్తీశుల కాలంనాడు. కేసరపల్లి పోటీసుని విభవించిన ప్రజల ముఖ్య [illegible] [illegible]. [illegible] భూములలోని [illegible] [illegible]. కొద్దిగా వ్యవసాయం [illegible] చేసుకునేవారు.

[illegible] పంటలను [illegible] [illegible] [illegible] వ్యవసాయం చేసుకొనేవారికి [illegible] భూములతోపాటు [illegible] భూములు [illegible] [illegible] కేసరపల్లి [illegible] జనసంఖ్య పెరిగింది.

ఈ [illegible] కేసరపల్లి [illegible] [illegible] [illegible] అభివృద్ధి పొందాయి.

ఆ [illegible] [illegible] ప్రచారం కొరకు [illegible] [illegible] [illegible] కేంద్రాన్ని స్థాపించారు. అదే గన్నవరం. దానినే [illegible] [illegible] అని పిలుస్తున్నారు.

[illegible] ప్రచారాన్ని [illegible] [illegible] కేసరపల్లి [illegible] ప్రధాన కేంద్రాన్ని స్థాపించారు. [illegible] గన్నవరం [illegible] పిలుస్తున్నారు.

[illegible] [illegible] కాలంలో [illegible] [illegible] [illegible] ప్రధాన కేంద్రం [illegible] అదే [illegible].

ఈ లోగా కేసరపల్లి ప్రజలు అనేక [illegible] [illegible] [illegible] [illegible] ప్రజలంతా [illegible] [illegible]. కొందరు [illegible], మరికొందరు గన్నవరంలోను [illegible] [illegible] [illegible]. అదే నేటి కేసరపల్లి.

ఈస్టు ఇండియా కంపెనీవారి అధికారం [illegible] సమయంలో క్రైస్తవ మిషనరీలు కూడా ఈ ప్రాంతానికి వచ్చారు.

క్షీణదశ

ఈ దశలో [illegible] [illegible] [illegible] [illegible] ప్రజలు [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] విద్యా కేంద్రాలు [illegible].

అన్నటినుండి [illegible] ప్రారంభమై వరకూ కరువులు, ముంపులు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అవసరమైనంత [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] అన్నదే పెద్ద సమస్యగా వుండేది.

అలాగా కేంద్రమైన గన్నవరంలో 1920 వరకూ ప్రాథమిక ఉన్నత పాఠశాల మాత్రం వుండేది. గన్నవరం, [illegible] మున్నగు గ్రామాలలో 1920 వరకూ ప్రాథమిక పాఠశాలలు కూడా లేవు. [illegible] [illegible] ప్రైవేటుగా [illegible] [illegible].

ఆ ప్రైవేటు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] గొప్ప.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రధాన వృత్తిగా వుండేది కాని "[illegible] [illegible]" అనగా, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రైతులు [illegible] [illegible] [illegible] కూడా [illegible] [illegible] [illegible] రైతులకు [illegible] [illegible] [illegible]. [illegible] పంట రైతులకు [illegible] [illegible].

ఏపీ ఆర్ కాలవ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible], [illegible] కేసరపల్లి అల్లాపురం [illegible] [illegible] మున్నగు గ్రామాల [illegible] [illegible] [illegible] [illegible] పంటలకు నీరు లభించింది.

దశ మారింది

అందువలన, అందరికి [illegible] [illegible] [illegible] రైతుల పరిస్థితి కొంత మెరుగు [illegible] [illegible] [illegible] [illegible].

1918 లో ఇంగ్లీషు చదువు కొరకు ప్రైవేటు పాఠశాలను, గన్నవరం గ్రామస్థులు ప్రారంభించారు. 1919 లో [illegible] [illegible] [illegible] [illegible] పాఠశాలను కూడా 1920 లో ప్రారంభించారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ చేసిన శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు, ఆ [illegible] గన్నవరంలో హిందీ బోధను చేస్తుండేవారు. ఇలానే గన్నవరం ప్రాంతం



స్వర్ణోత్సవ సభకు
అధ్యక్షత వహిస్తున్న
శ్రీ యం. వి. కృష్ణారావు
(ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు)

[illegible] [illegible] గ్రామాలలో కూడా ప్రైవేటు పాఠశాలలు ప్రారంభమైనాయి.

గన్నవరంలో 1921 లో మాధ్యమిక పాఠశాలను ప్రారంభించారు. 1924 లో దానిని ఉన్నత పాఠశాల (హైస్కూలు) గా మార్చారు. 1928 నాటికి హైస్కూలు నవన విద్యాలయం స్థాపించబడింది. కాని, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లేకపోయారు.

ఈ ప్రాంతంలో 1920, 30 మధ్య కాలంలో విద్యాభివృద్ధి [illegible] [illegible], ప్రజల [illegible] [illegible] [illegible] [illegible]. 1921 లో విజయవాడలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు మహాసభలో పాల్గొన్న [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రత్యేకంగా కాంగ్రెసు [illegible]. 1926 లో జరిగిన ఎన్నికల సమయంలో, జాతీయ కాంగ్రెస్, జస్టిస్ పార్టీల [illegible] ఒకే [illegible] [illegible] [illegible], గన్నవరం గ్రామస్థులు [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. కాంగ్రెసు [illegible] [illegible] [illegible], జస్టిస్ పార్టీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఎన్నికలు [illegible]. కాంగ్రెసు అభ్యర్థులు ఇద్దరు గెలిచారు. ఒకరు ఓడిపోయారు.

జాతీయభావాలు పెరిగినకొలదీ, ప్రజలకు జాతీయ విద్యావసరము [illegible] [illegible]. గన్నవరంలో సంపూర్ణ ఉన్నత పాఠశాల ప్రారంభమైంది. [illegible] ఇంగ్లీషు [illegible] [illegible]. ఆ [illegible] [illegible] గన్నవరం హైస్కూలు [illegible]. కొందరు సంస్కృత [illegible] [illegible], మరికొందరు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గన్నవరం 1934 నాటికి [illegible] కేంద్రమైంది. ఆ కేంద్రం నుండి [illegible] [illegible]—

[illegible] [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కొందరు [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] కొందరు [illegible] [illegible]. కొందరు [illegible] [illegible] [illegible]. అందరూ, [illegible] [illegible] [illegible] [illegible]. కాగా, [illegible] కేంద్రం [illegible] కేంద్రంగా మారిపోయింది.

ఈ విధంగా గన్నవరంలో ప్రజల దృక్పథం మారడానికి కారణమైన జాతీయ భావాలు. గన్నవరం ప్రాంతంలోని ఇతర గ్రామాలలో కూడా [illegible] [illegible] [illegible].

గన్నవరంవంటి గ్రామాలలో ఇంగ్లీషు [illegible] [illegible] [illegible] [illegible] [illegible], కేసరపల్లి. [illegible] [illegible] మున్నగు గ్రామాలనుండి కొందరు [illegible] [illegible] [illegible] [illegible] గన్నవరం హైస్కూలులో విద్య నభ్యసించేవారు. [illegible] [illegible], [illegible]. [illegible] [illegible] [illegible] గ్రామాలనుండి కూడా [illegible] [illegible].

పేరుగాంచిన పాత విద్యార్థులు

[illegible] హైస్కూలు [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], ఈ హైస్కూలులో చదివినవారిలో కొందరు [illegible]. [illegible], [illegible], [illegible] [illegible] [illegible] కొందరు రాజకీయ [illegible] [illegible] [illegible]

[illegible]. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గారు ఈ [illegible] [illegible], [illegible] [illegible] [illegible] శ్రీ కొండలరావు [illegible] కాలేజిలో. [illegible] [illegible] శ్రీ ఎ. వి. కృష్ణారావు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] రాష్ట్ర [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శ్రీ ఎ. [illegible] గారు ఆంధ్రప్రదేశ్ [illegible] యూనివర్సిటీ [illegible] డా॥ [illegible] [illegible] డా॥ వి. యల్. [illegible], ఆంధ్ర యూనివర్సిటీలో, [illegible] [illegible] [illegible] ఎ. శ్రీరామరావు, [illegible] [illegible] [illegible] [illegible] కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. [illegible]. [illegible] [illegible] కాలేజిలో [illegible] పనిచేస్తున్న డా॥ [illegible] [illegible] [illegible], ఆంధ్రప్రదేశ్ [illegible] యూనివర్సిటీ [illegible] పనిచేస్తున్న డా॥ [illegible] వెంకటేశ్వరరావు, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్‌గాను [illegible] [illegible] పనిచేసిన డా॥ వి. వెంకటేశ్వర్లు, హైదరాబాదులో పనిచేస్తున్న శ్రీ వి. వి. [illegible] (ఐ. ఎ. ఎస్.) [illegible] [illegible] పనిచేస్తూ, [illegible] పొందిన శ్రీ [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] శ్రీ వి. వి. [illegible], ఈ హైస్కూలులో



స్వర్ణోత్సవసభకు ముఖ్యఅతిథిగా
విచ్చేయుచున్న గన్నవరం
జిల్లా పరిషత్ హైస్కూలు
పూర్వ విద్యార్థి

శ్రీ జలగం వెంగళరావు
(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)



View of the proposed [illegible] golden jubilee block

ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేస్తున్న శ్రీ జలగం వెంగళరావు భవనం

చదివినవారే.

ప్రజాశక్తి సంపాదకులు శ్రీ వి. ఆర్. బొమ్మారెడ్డి, ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ [illegible] [illegible], ఆంధ్రప్రభ [illegible] సంపాదకులు శ్రీ [illegible]. [illegible], ఆంధ్రపత్రిక సహసంపాదకులు శ్రీ [illegible] [illegible] [illegible] విద్యనభ్యసించారు.

సినీ దర్శకులు విద్వాన్ శ్రీ [illegible]. [illegible] ప్రకాశరావు. విద్వాన్ శ్రీ [illegible] [illegible] బ్రహ్మం, విద్వాన్ శ్రీ కోటి [illegible] రావు, ప్రముఖ దర్శకులు శ్రీ యస్. వి. [illegible]. దర్శకవిద్వాన్ శ్రీ వి. సి. రాజేంద్ర ప్రసాద్ గార్లు ఈ హైస్కూలు పూర్వ విద్యార్థులే.

మంచిదశ వచ్చింది

[illegible] [illegible] [illegible] [illegible], [illegible], [illegible], ప్రాంతాలకు కూడా [illegible] [illegible]?

[illegible] కాలంలో [illegible] [illegible] [illegible] ([illegible] [illegible] [illegible]) [illegible] కాలం గడిచేటప్పటికి [illegible] [illegible] కాలంలో [illegible] [illegible] [illegible] కాలంలో [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] తరిగింది. [illegible] [illegible] [illegible]. [illegible] ముఖ్యపట్టణంగా ప్రసిద్ధిగాంచింది [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] ప్రధాన కేంద్రంగా పేరు గాంచిన గన్నవరం ప్రాంతం. కొంత కాలం గడిచేటప్పటికి [illegible] [illegible]. ఏలే ఆర్ కాలవ [illegible] [illegible] [illegible] [illegible]

అవసరాలను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆ [illegible] [illegible]. [illegible] [illegible] ఈ ప్రాంతానికి [illegible] [illegible] వచ్చింది.

పంచాయతీ పాలన

1958 నవంబరు 1 వ తేదీన పంచాయతీ [illegible] [illegible] [illegible] [illegible]. గన్నవరం [illegible] [illegible] [illegible] [illegible] డా॥ [illegible] [illegible] గారు ప్రెసిడెంట్. [illegible] [illegible] [illegible], [illegible] [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] గన్నవరం సమితి, [illegible] [illegible], కేంద్ర [illegible] [illegible] [illegible], [illegible] [illegible].

సమితి ప్రెసిడెంటుగా డా॥ [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. గన్నవరం గ్రామము [illegible] శ్రీ [illegible], [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] పూర్తిచేయబడింది [illegible] [illegible] [illegible] [illegible] విషయం.

పశు వీర్యోత్పత్తి కేంద్రము

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పశుసంపద [illegible] [illegible] ఉపయోగించాలి. కాబట్టి పశువీర్యోత్పత్తి కేంద్రమును గన్నవరంలో స్థాపించారు. ఈ కేంద్రమువల్ల కృష్ణా, పశ్చిమ గోదావరి,

గుంటూరు జిల్లాల రైతులు లాభం పొందుతున్నారు.

[illegible] [illegible] పశువుల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. కాబట్టి, [illegible] [illegible] [illegible] [illegible] గన్నవరంలో స్థాపించారు. ఈ కేంద్రం నుండి కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాలలోని [illegible] కేంద్రాలకు [illegible] సరఫరా చేయుచున్నారు.

మృత పశు వినియోగ కేంద్రం

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

కావడంతో, [illegible] [illegible] అది [illegible]. అందువలన మృత పశు వినియోగ కేంద్రం కేసరపల్లి గ్రామంలో స్థాపించారు. [illegible] [illegible] ప్రాంతాలలో [illegible] [illegible] [illegible] చేయడానికి వాహనాల [illegible] [illegible].

[illegible] పశువుల [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. అందువల్లనే [illegible] [illegible] ఈ కేంద్రానికి [illegible] [illegible] 80 నుండి 100 వరకు [illegible] [illegible].

బేకన్ ఫ్యాక్టరీ

[illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible]. [illegible], పందుల పెంపకం [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

కాబట్టి, [illegible] దక్షిణభారతదేశంలోనే ప్రముఖ స్థానాన్ని పొందగలిగిన బేకన్ ఫ్యాక్టరీని స్థాపించారు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ఈనాడు గన్నవరం కేంద్రంలో ప్రతి [illegible] [illegible], [illegible] [illegible] కేంద్రం చొప్పున పనిచేస్తున్నాయంటే, ఈ రంగంలో [illegible] ఎంత అభివృద్ధి జరిగిందో సులభంగా తెలుసుకోవచ్చు.

ఈ కేంద్రంలో పని చేస్తున్నంతమంది వెటర్నరీ డాక్టర్లు, [illegible] [illegible] [illegible] కేంద్రంలోను పనిచేయడంలేదంటే అతిశయోక్తికాదు. పైగా, ఒకే కేంద్రంలో, బేకన్ ఫ్యాక్టరీ, [illegible] [illegible] [illegible] ఫ్యాక్టరీ, మృతపశువుల వినియోగ కేంద్రం, [illegible] వినియోగ కేంద్రం, వెటర్నరీ పాలిటెక్నిక్ [illegible] [illegible] విషయం.

కాలం మారింది

జాతీయోద్యమం నుండి [illegible] [illegible], పంచవర్ష ప్రణాళికలు [illegible] [illegible] కేంద్రీకరించిన గన్నవరం [illegible], 1937 నాటికి ఇంగ్లీషు [illegible] [illegible] [illegible] [illegible]. అప్పటి నుండి, అంత కంటెను ఎక్కువగా ఇంగ్లీషు చదవడం ప్రారంభమైంది. కాని ఆ ప్రాంతాని [illegible] గన్నవరంలో ఒకే ఒక హైస్కూలు వుండేది. కాలేజి చదువులకు [illegible] [illegible] పోవలసిందే.

కాబట్టి ఈ కొరతను తీర్చడానికి గన్నవరంలో శ్రీమతి వేములపల్లి అన్నపూర్ణమ్మగారిచ్చిన భూరి విరాళంతో [illegible] హైస్కూలును స్థాపించారు. ఇప్పుడు వాటిలో 400 మంది బాలికలు చదువుకుంటున్నారు.

ఆ విధంగా గన్నవరంలోను, ఆ చుట్టు ప్రక్కల గ్రామాలలోను [illegible] [illegible] [illegible] శ్రీ వేములపల్లి కోదండ రామయ్య గారిచ్చిన భూరి విరాళంతో [illegible] [illegible] స్థాపించారు. నేడీ కళాశాలలో చదువుతున్న బాల బాలికల సంఖ్య 1100—

ఇంతటితో సమస్య తీరలేదు. ఒకటుంటే కాన్వెంట్ కూడా ఉండవలసిన అవసరాన్ని డా॥ [illegible] గుర్తించారు. శ్రీ [illegible] [illegible] [illegible] కాన్వెంట్ స్కూలును [illegible] స్థాపింప చేశారు.

ఈ కాన్వెంట్‌లో, ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి వచ్చిన విద్యార్థులు 600 మంది చదువుకుంటున్నారు. [illegible] [illegible] కాన్వెంట్ [illegible] [illegible] [illegible]. [illegible] గన్నవరం [illegible] విద్యాకేంద్రమైంది—

[illegible] [illegible] విద్యాలయాలు [illegible]



సావనీర్ ఆవిష్కరించనున్న
న్యాయశాఖామాత్యులు
శ్రీ అనీస్‌పాషా

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

కాబట్టి, కొందరు ప్రముఖులు కలసి ప్రాంతీయ అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ అభివృద్ధి సంఘానికి శ్రీ ముక్కామల నాగభూషణం అధ్యక్షులు. డా॥ ఎ. యల్. నాయుడు కార్యదర్శి. డా॥ [illegible] వెంకటేశ్వరరావు (ఎం. ఎస్.) శ్రీ [illegible] [illegible] [illegible] మున్నగు ప్రముఖులు సభ్యులు. కాబట్టి, కోటిన్నర రూపాయల పెట్టుబడితో డైస్ అండ్ ప్రెసిషన్ టూల్సు ఫ్యాక్టరీని స్థాపించ దానికి [illegible] [illegible] [illegible] "[illegible] టౌన్" ను నిర్మించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అనతికాలంలోనే ఈ ఫ్యాక్టరీ నిర్మించబడుతుందని ఆశించవచ్చు.

మహర్దశ

ప్రజల సహకారంతో ప్రముఖులెంత కృషి చేసినా పూర్తి ఫలితాన్ని పొందలేరు. గనుక సంపూర్ణ విజయం కలగాలంటే ప్రభుత్వం దాని సహాయం కూడా కావాలి.

గన్నవరం హైస్కూలులో చదివిన శ్రీ జలగం వెంగళరావుగారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాగానే, ఈ ప్రాంతానికి [illegible] ప్రారంభమైంది. చిరకాలంగా [illegible] కొరతతో బాధపడుతున్న గన్నవరం [illegible], రక్షిత మంచినీటి సదుపాయం, కలిగించారు. అన్నపూర్ణమ్మ [illegible] హైస్కూలు భవనాలకు [illegible] [illegible] చేశారు. [illegible] [illegible] [illegible] [illegible] సహాయంతో కలిపారు గన్నవరం జిల్లా పరిషత్ హైస్కూలుకు నూతనంగా ఒక భవనాన్ని నిర్మించేందుకు, [illegible] మంజూరు చేశారు. గన్నవరం [illegible] [illegible] [illegible], కృష్ణానది నుండి [illegible] సరఫరా చేసేందుకు [illegible] కోట్ల వ్యయంతో [illegible] ప్లాను సిద్ధం చేయించారు. కాగా, ఇప్పుడు హైస్కూలు [illegible] [illegible] స్వర్ణోత్సవం, గన్నవరం ప్రాంతం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

కావి, చేయవలసిన పనులింకా వున్నాయి, [illegible] చదువుకోడానికి, [illegible] కాలేజిని ప్రారంభించ వలసిన అవసరం వుంది.—

ఇండస్ట్రియల్ ఎస్టేటును ప్రారంభించ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. కాబట్టి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రారంభించడమో జరగాలి.

ఈ పనులన్నీ పూర్తి అయినచో, ఒక నాటి [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గలదు.



గన్నవరం జిల్లాపరిషత్ హైస్కూల్ పాత భవనం

దేశ కాల పరిస్థితుల కనుగుణ్యంగా రాజ్యాంగంలో మార్పులు: రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 6

దేశంలోని రాజకీయ, సాంఘిక ఆర్థిక పరిస్థితుల మార్పు దృష్ట్యా రాజ్యాంగ నిబంధనలను సవరించాల్సిన అవసరం వుండని లేదో ముందుతరాలవారు రాజ్యాంగాన్ని అంగీకరించరని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ నేడిక్కడ అన్నారు.

మోతీలాల్ నెహ్రూ స్మారక ఉపన్యాసాలను ఆయన ప్రారంభిస్తూ ప్రజల ఆకాంక్షలను కోర్కెలను ప్రతిబింబించే విధంగా రాజ్యాంగ నిబంధనలు రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు.

రాజ్యాంగ చట్టం మత గ్రంథాలకు మల్లే వ్యవహరించడానికి వీలు లేనిది కావని ఆయన అన్నారు.

రాజ్యాంగచట్టం క్రియాశీలంగా వుండాలంటే ప్రజల సాంఘిక, ఆర్థిక పరిస్థితుల మార్పు కనుగుణ్యంగా మారాల్సి వుంటుందని ఆయన తెల్పారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్ర గడ్కర్ "న్యాయము, న్యాయవాదులు, సాంఘిక మార్పులు" అనే అంశంపై మొదటి ఉపన్యాసం చేశారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 క్రింద పార్లమెంటుకు దఖలు పడిన అధికారాలు న్యాయస్థానాల పరిధి క్రిందకు రావని, ఈ ఆర్టికల్ క్రింద వున్న రాజ్యాంగ మౌలిక స్వభావానికి హద్దులు విధించబడవని అన్నారు.

మోతీలాల్ నెహ్రూ జయంతి ఉత్సవాన్ని న్యాయవాదుల దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరపడమవుతున్నది.

రాష్ట్రపతి మోతీలాల్ నెహ్రూ పై రచించిన గ్రంథాన్ని ఆవిష్కరించారు.

ఇళ్ళలో పనిచేసే సిబ్బంది సర్వీసు పరిస్థితులు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 6

గృహాలలో పనిచేసేవారి సర్వీసులను క్రమబద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేసే ఏ విధమైన చట్టానికి రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖంగా లేవని కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బాలగోవిందవర్మ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిందని కేంద్రం చట్టం చేస్తే గృహ [illegible] కలుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయన్నారు.

వ్యవసాయం, పరిశ్రమలు కాక ఇతర రంగాలలో పనిచేసే కార్మికుల సర్వీసుల పరిస్థితి క్రమబద్ధంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విషయాన్ని తెలియజేశారు.

కొన్ని ఇతర రకాల కార్మికుల పని పరిస్థితులపై ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకొన్నాదని ఆయన అన్నారు.

రు. 13 లక్షల గుప్తధనం పట్టివేత

కలకత్తా, మే 6

ఏప్రిల్ మాసంలో దాదాపు రు. 13 లక్షల గుప్తధనాన్ని ఆదాయపుపన్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ శ్రీ కృష్ణమూర్తి తెలిపారు.

[illegible] కలకత్తాలో 24 ప్రాంతాల్లో దాడులు జరిపి పై మొత్తాన్ని పట్టుకున్నారని వివరించారు.

పట్టుబడిన వాటిలో రు. లక్ష 68 వేల విలువగల ఆభరణాలు కూడా ఉన్నాయి.

భారత్ - బంగ్లా చర్చలు

ఫరక్కా సమస్యపై

కలకత్తా, మే 6

ఫరక్కా సమస్యపై భారత్, బంగ్లా దేశాల మధ్య సాంకేతిక స్థాయిలో రెండవదఫా చర్చలు నేడిక్కడ ప్రారంభమయ్యాయి.

సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని భారత ప్రతినిధివర్గం ప్రతినిధి విలేకరులకు తెలిపారు.

విదేశాంగశాఖ అదనపు సెక్రటరీ శ్రీ జె. సి. ఆల్వాని 40 నిమిషాలపాటు జరిగిన చర్చల అనంతరం పై విషయాన్ని చెప్పారు.

తిరిగి చర్చలు మే 10 వ తేదీన జరుగుతాయని అన్నారు.

ఈ లోగా బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం రేపు [illegible] రేవును సందర్శిస్తుందని మే 8, 9 తేదీలలో ప్రతినిధివర్గం ఫరక్కా బ్యారేజిని సందర్శిస్తుంది. తరువాత కలకత్తాకు వచ్చి చర్చలను కొనసాగిస్తుంది.

ఈ సమస్యపై మొదటి దఫా చర్చలు గత ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు ఢాకాలో జరిగాయి.

వర్ధమానదేశాల ప్రతిపాదనలపట్ల యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాల విముఖత : అంక్టాడ్ మహాసభ చర్చల సరళి

నైరోబి, మే 7

తమ అభివృద్ధికి వర్ధమాన దేశాలు చేసిన ప్రతిపాదనలన్నింటిని అంగీకరించబోమని యూరప్ ఉమ్మడి మార్కెట్ నేడు అంక్టాడ్ నాల్గవ మహాసభలో తెలియజేసింది. వర్ధమాన దేశాల ప్రతిపాదనలపై యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలకు ఏకాభిప్రాయం లేదని కూడా తెలిసింది.

వర్ధమాన దేశాల్లో పరిస్థితుల మెరుగుదం పట్ల, మార్పుపట్ల యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలకు ఆసక్తి [illegible] వున్నదని ఉమ్మడి మార్కెట్ల మంత్రి మండలి అధ్యక్షులు గాస్టన్ థార్న్ అన్నారు.

వర్ధమాన దేశాల రుణాల తగ్గింపు పట్ల భిన్నాభిప్రాయం వున్నదన్న విషయం నేను దాచదలచుకోలేదు. రుణభారం తగ్గింపును ఒక సామాన్య సూత్రం, కొన్నిసందర్భాల్లో పూర్తిగా రుణ విముక్తి అవసరమని వర్ధమాన దేశాలు సూచిస్తున్నాయి. దీనిని వ్యక్తిగతంగా పరిశీలించాలని ఉమ్మడి మార్కెట్లులోని చాలా దేశాలు అభిప్రాయపడుతున్నాయన్నారు.

జీడి పప్పు తోటలకు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ

న్యూఢిల్లీ, మే 7

రెండు సంవత్సరాలపాటు సంవత్సరానికి హెక్టారుకు రు. 300 చొప్పున జీడిపప్పు తోటలు వేసేవారికి ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చే విషయం ఆలోచిస్తున్నదని నేడు లోక్‌సభలో వాణిజ్యశాఖ డిప్యూటీమంత్రి శ్రీ వి. పి. సింగ్ అన్నారు.

దేశంలో జీడిపప్పు ఉత్పత్తి హెచ్చింపునకు [illegible] కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని సభ్యులకు హామీ ఇస్తూ మంత్రి పై సమాచారం ఇచ్చారు. కేరళలో జీడిపప్పు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యకు సమాధానమిస్తూ ముడి జీడిపప్పు [illegible] మధ్య గల అంతరం [illegible] కల్పిస్తున్నాయన్నారు.

బంగారం పట్టివేత

మధురై, మే 7

లైసెన్సు లేకుండా బంగారం వ్యాపారం చేస్తున్న స్థానిక డీలర్ షాపుపై ఎక్సైజ్ కస్టమ్స్ అధికారులు దాడి చేసి రు 6? వేల విలువగల బంగారు ఆభరణాలను, బంగారాన్ని పట్టుకొన్నారు.

కస్టమ్స్ కలెక్టర్ శ్రీ యం యస్. సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఈ దాడి జరిగింది.

2.5 కోట్ల ఔన్సుల బంగారం అమ్మకం

అంతర్జాతీయ ద్రవ్య సంస్థచే

వాషింగ్‌టన్, మే 6

వచ్చే జూన్ నుండి ప్రారంభమయ్యే నాలుగు సంవత్సరాల కాలంలో అంతర్జాతీయ ద్రవ్యసంస్థ 2.5 కోట్ల ఔన్సుల బంగారాన్ని వేలం వేస్తుందని ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జొహాన్స్ విట్టావిన్ నేడు ప్రకటించారు.

వేలంద్వారా వచ్చే ఆదాయాన్ని పేద దేశాల ప్రయోజనాలకోసం వినియోగించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

మొదటి దఫాగా 78 లక్షల ఔన్సుల బంగారాన్ని వేలం వేయడం జరుగుతుందని, ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం ఔన్సు 1?0 డాలర్ల చొప్పున అమ్మడం జరుగుతుందని ఆయన చెప్పారు.

వచ్చే రెండు సంవత్సరాలలో 16 వాయిదాలలో 1.25 కోట్ల ఔన్సుల బంగారం అమ్మివేయబడుతుందన్నారు.

వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు

లోక్‌సభలో పరిశ్రమల స్టేట్‌మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 6

ప్రత్యేక పారిశ్రామికాభివృద్ధికి గాను వెనుకబడిన ప్రాంతాలలో నిర్మాణ ప్రాతిపదికను ఏర్పాటుచేసే నిమిత్తం ఒక సంస్థను త్వరలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు పరిశ్రమలు, పౌర సరఫరాల స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. శర్మ నేడు లోక్‌సభలో తెలిపారు. దీనితో పాటు వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికిగాను ఇతర ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్పించగలదని అన్నారు.

తన మంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన [illegible] పైవిధంగా తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ఆ ప్రాంతాలనుండే పెట్టుబడులు పెట్టేవారు ముందుకు రావాలని అన్నారు. ఈ ప్రాంతాలకు వెళ్ళాలని ప్రభుత్వం ఎవరిని ఒత్తిడి చేయజాలదని అన్నారు.

ఈనాడువున్న పరిస్థితిని బట్టి చూచినట్లయితే మొత్తం పరిశ్రమలలో 60 శాతం నాలుగు మెట్రోపాలిటన్ కేంద్రాలచుట్టూ కేంద్రీకృతమై వున్నాయని అన్నారు. మిగతా 40 శాతం పరిశ్రమలు, 40 ప్రధాన నగరాలలో వున్నాయని అన్నారు.

వెనుకబడిన ప్రాంతాలలోని ఆయా వనరులను [illegible] రాయితీలను అనేక సందర్భాలలో వినియోగించుకోక పోవడం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు. రాయితీలు, సౌకర్యాలు ఇచ్చినప్పటికీ ఫలితాలు సంతృప్తికరంగా లేవని అన్నారు.

తన మంత్రిత్వశాఖ నెలకొల్పిన [illegible] శాతం అసలు లేనేలేవని అన్నారు.

[illegible] కమిషన్ పలు సిఫారసులను పరిశీలించి, వాటిని అమలుపరచడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సభ్యులకు హామీ యిచ్చారు.

లక్ష్యాలకు మించి ఆహారధాన్యాల ఉత్పత్తి

ఈ సంవత్సరం ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యమైన 11.4 కోట్ల టన్నులకు మించి ఆహారధాన్యాల ఉత్పత్తి జరుగగలదని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం ఖరీఫ్ పంట రికార్డు స్థాయిలో పండటం, పూర్తికావస్తున్న రబీ పంట మెరుగైన ఫలితాలు, వ్యవసాయదారులు ధాన్యాన్ని [illegible] తీరును బట్టి ఆశలు పై అంచనాలు వచ్చాయని ఆయనన్నారు.

ఈ సంవత్సరం గత సంవత్సరంకంటే 40 లక్షల టన్నుల బియ్యాన్ని అధికంగా పండించటాన్ని ప్రస్తావించి, [illegible] కాలేదని, బియ్యం ఉత్పత్తిలో కూడా సాధించవలసివుందని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం మొత్తం 4.8 కోట్ల టన్నుల బియ్యం ఉత్పత్తి వుండగలదన్నారు.

ఈ సంవత్సరం గణనీయమైన పురోగతిని సాధించడానికి దోహదం చేసిన వ్యవసాయదారులను, వ్యవసాయోత్పత్తిదారులను మంత్రి అభినందించినపుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

మంత్రి సమాధానం అనంతరం పద్దును సభ ఆమోదించింది.

ఇరిగేషనుకు ప్రాధాన్యత

వ్యవసాయ ఉత్పత్తులు అధిక స్థాయిలో జరగాలంటే ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత యివ్వనున్నట్లు తెలిపారు.

నదీజలాల వివాదాలు

రాష్ట్రాల పరస్పర సహకారం, అవగాహనద్వారా అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలను పరిష్కరించుకోవలసి వున్నదని చెప్పారు.

కొన్ని నదుల విషయంలో, నదులను అనుసంధానం చేయడానికి, ఇరిగేషన్, విద్యుత్ అభివృద్ధికి [illegible] (వి. వి.) కు అంతర్జాతీయ సహకారం అవసరమని చెప్పారు.

ప్రత్యేక [illegible] నియోగించేందుకు ఇంగ్లాండ్ సహకారం అవసరమని అన్నారు.

జాతీయ వరద నిరోధక కమిషన్

వరదల సమస్యను సమన్వయంతో పరిష్కరించుకోవలసి వుందని అన్నారు. జాతీయ వరద నిరోధక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. త్వరలో కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగలముఠా అరెస్టు

గుల్బర్గా, మే 6

గత పదేళ్ళుగా మూడు రాష్ట్రాల్లో దొంగతనాలు చేస్తున్న దొంగలముఠాను అరెస్టు చేశారు.

ఎమిరేట్స్‌కు భారత్ సాయం

అబూదాబీ, మే 6

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించి భారతదేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు సహాయం అందజేస్తుంది.

వచ్చే సంవత్సరం భారతదేశం ఎమిరేట్స్‌నుంచి 11 లక్షల టన్నుల నూనె కొనుగోలు చేస్తుందని నేడిక్కడ అధికార ప్రకటనలో తెలిపారు.

ఇటీవల ఎమిరేట్స్ ఆర్థిక ప్రతినిధివర్గం భారత్‌లో పర్యటించిన అనంతరం [illegible].

భారత అభివృద్ధి ప్రాజెక్టులకు ఋణ సహాయం అందజేసే ఆర్థిక సహాయంపై చర్చలు జరిపేందుకు త్వరలో భారత ప్రతినిధివర్గం ఇక్కడకు రానున్నదని తెలిపారు.

ఇక్కడ ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించి భారత సహాయంపై కూడా చర్చిస్తారు.

జాతీయ సంఘీభావ దినంగా మే 13

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మే 6

భారత ప్రభుత్వ అధ్యక్షులైన శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ జన్మదినమైన మే 13 వ తేదీని జాతీయ సంఘీభావ దినంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

క్యాబినెట్ సమావేశం అయిపోయిన వెంటనే తన ఛాంబర్సులో పత్రికా విలేకరులకు పై విషయాన్ని తెలిపారు.

మామూలు సమావేశమే అయినందున క్యాబినెట్ నిర్ణయాల గురించి తెలియజేసేది ఏమిలేదని ముఖ్యమంత్రి అన్నారు.

మద్దిరాల ఘర్షణలో ఒక వ్యక్తి మృతి

చిలకలూరిపేట, మే 6

ఇక్కడికి సుమారు 6 మైళ్ళ దూరంలో వున్న మద్దిరాలలో నేటి ఉదయం దాదాపు 10 గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి [illegible] సంబంధించి జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మరణించాడు.

గత నాలుగైదు సంవత్సరాలుగా [illegible] శ్రీరాములు అనే వ్యక్తితో ఇతనికి సంబంధాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, తర్వాత కొద్ది నెలలక్రితం మద్దిరాలకు తన మకాం మార్చింది.

అయితే ఈ రోజు శ్రీరాములు, అతని సోదరులు మరికొందరితో రెండు బండ్లలో [illegible] మద్దిరాలకు వెళ్ళి ఆ స్త్రీని తిరిగి తీసుకుపోయే ప్రయత్నంలో అక్కడ ఘర్షణ జరిగింది.

ఈ సందర్భంలో పోలాలు శ్రీరాములు మరణించాడు.

అక్కడికి వెళ్ళిన వాళ్ళు, [illegible], [illegible] అక్కడే వున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు.

బొగ్గు గనుల సవరణ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 7

అనధికార బొగ్గు త్రవ్వకాలను అరికట్టేందుకు [illegible] బొగ్గు గనుల (జాతీయకరణ) సవరణ బిల్లును నేడు లోక్‌సభలో ఇంధన శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ ప్రవేశపెట్టారు.

ప్రైవేటు రంగంలో గల ఉక్కు కంపెనీల ఆధీనంలో వున్న గనులు మినహా మిగిలిన బొగ్గు గనుల లీజులను ఈ బిల్లు రద్దు చేస్తుంది.

బొగ్గు గనులను లీజుకు తీసుకున్న వారు కార్మికుల సంక్షేమాన్ని, భద్రతను పరిగణనలోకి తీసుకోకుండా, అత్యంత ఘోరమైన పద్ధతిలో నిర్లక్ష్య ధోరణితో అనధికారంగా త్రవ్వకాలను సాగిస్తున్నారు. గనుల పై భాగంలో పంటలు పండించడంతో భూమి పగుళ్ళు గనులలోకి నీరు చొరబడి ప్రమాదాలు జరుగుతున్నవి. ఇందువల్ల అత్యంత విలువైన జాతీయ సంపద ధ్వంసం అవటంతోపాటు గనుల భవిష్యత్తులో అభివృద్ధి చేసే అవకాశం లేకుండా పోతున్నది.

లీజుకు తీసుకున్న వారు కార్మికులకు [illegible] ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రక్కనే గల జాతీయం చేయబడిన బొగ్గు గనుల నుండి బొగ్గు దొంగతనాలుకూడా జరుగుతున్నాయి. వీటిని నివారించేందుకు బిల్లును ప్రవేశ పెడుతున్నట్లు బిల్లు లక్ష్యాలలో పేర్కొనబడింది.

హైదరాబాదులో ప్రాంతీయ రాజకీయ శిక్షణా శిబిరం ఈనెల 21 నుండి 27 వరకు

హైదరాబాదు, మే 7

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన యువజన, విద్యార్థి రాజకీయ శిబిరం హైదరాబాదులో ఈనెల 21 నుండి 27 వరకు జరుగుతుంది.

ఈ శిబిరానికి ఖమ్మం, వరంగల్, నల్గొండ, మెదక్, మహబూబ్ నగర్, హైదరాబాదుజిల్లా, హైదరాబాదు సిటీ నుంచి విద్యార్థులు యువకులు హాజరు కావలసి వుంటుంది. ఆయా జిల్లాలకు నిర్ణయించబడిన కోటా ప్రకారం విద్యార్థులను, యువకులను పంపవలసి వుంటుంది. శిబిరానికి హాజరయ్యేవారు 20 వ తేదీ ఉదయానికి హైదరాబాదు చేరుకోవాలి.

వెలుతురు పిట్టలుకు ఫ్రీవర్స్ ఫ్రంట్ బహుమతి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 6

యువకవి శ్రీ కొత్తపల్లి సత్య శ్రీమన్నారాయణ రచించిన "వెలుతురు పిట్టలు" కావ్యానికి 1975 వ సంవత్సరపు ఫ్రీవర్స్ ఫ్రంట్ బహుమతి లభించింది. హైదరాబాదులోని ఫ్రీవర్స్ ఫ్రంట్ వారు వచన కవితలో [illegible] కావ్యానికి ఏటేటా ఈ బహుమతి ఇస్తున్నారు.

దౌత్య సంబంధాలపై భారత్ - పాక్ చర్చలు

ఇస్లామాబాదులో మే 12 నుండి 14 వరకు

న్యూఢిల్లీ, మే 6

పౌర విమానయానం, రైల్వే, రోడ్డు ప్రయాణాల పునః ప్రారంభం, దౌత్య సంబంధాల పునరుద్ధరణపై భారత పాక్ చర్చలు ఈ నెల 12 నుండి 14 వరకు ఇస్లామాబాదులో జరుగుతాయి.

రెండు దేశాల ప్రతినిధివర్గాలకు కార్యదర్శుల స్థాయి నాయకత్వం వహిస్తారు. పౌర విమానయాన, వాణిజ్య, నౌకా రవాణా మంత్రిత్వశాఖల అధికారులు ఈ చర్చల్లో పాల్గొంటారు.

ప్రధాని శ్రీమతి గాంధీ చొరవపై ఈ చర్చలు జరుగుతున్నాయి. అపరిష్కృత సమస్యలపై సంప్రదింపులను [illegible] ఏప్రిల్ 18 వ తేదీన వ్రాసిన లేఖలో ఆమె తెలిపారు. [illegible] పంపిన వర్తమానానికి సమాధానంగా ఆమె ఈ లేఖ రాశారు.

రెండు దేశాలమధ్య విమానయానాలపై [illegible] గత మే నెలలో చర్చలు జరిగాయి. తిరిగి ఏదైనా అవగాహన కుదుర్చుకునేందుకు చర్చలు సాగించనున్నారు.

గత మేలో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. 1971 లో భారత విమానాన్ని హైజాక్ చేసి లాహోరులో పేల్చివేసిన అనంతరం విమాన యానాలను భారత్ రద్దు చేయగా అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థవద్ద పెట్టిన కేసు ఉపసంహరించుకొనుటకు పాక్ నిరాకరించినందువల్ల గత ఏడాది చర్చలు విఫలమయ్యాయి.

ప్రస్తుతం రెండు దేశాలమధ్య వున్న వాణిజ్యం, ప్రయాణాల సౌకర్యాలపై ఒప్పందాల పరిశీలన ఇస్లామాబాద్ చర్చల్లో సమీక్షిస్తారని అధికార ప్రతినిధి చెప్పారు.

ఎన్నికల ప్రచారంపై ఫోర్డ్ సమీక్ష

వాషింగ్‌టన్, మే 6

తన ఎన్నికల ప్రచార వ్యూహాన్ని సమీక్షిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ ఇక్కడ తెలిపారు.

రోనాల్డ్ రీగన్ చేతిలో నాలుగు ప్రాథమిక ఎన్నికల్లో ఓడిపోయిన అనంతరం ఫోర్డ్ ఎన్నికల ప్రచార వ్యూహంపై పునస్సమీక్షకు దిగారు.

ఇండియానా, అలబామా, జార్జియా టెక్సాస్ ప్రాథమిక ఎన్నికల్లో తన పరిస్థితి అసంతృప్తికరంగా వున్నప్పటికీ తన విశ్వాసం ఏ మాత్రం సడలలేదని ఫోర్డ్ అన్నారు.

మంగళగిరిలో తిరిగి అగ్నిప్రమాదం

ఒక ఇల్లు దగ్ధం

మంగళగిరి, మే 6

నేటి ఉదయం 11½ గంటల ప్రాంతంలో మంగళగిరి 17 వ వార్డులో అగ్నిప్రమాదం సంభవించి ఒక ఇల్లు దగ్ధమైంది.

గత నాలుగు రోజులుగా జరుగుతున్న అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన అగ్ని బాధితులకు అగ్ని బాధితుల సహాయక కమిటీ తరఫున రెండు కిలోల బియ్యం, ఒక రూపాయి చొప్పున నగదు పంపిణీ జరిగింది.

పశ్చిమ దేశాల్లో భారత్ పై దుష్ప్రచారం : శుక్లా వివరణ

మద్రాసు, మే 6

నాలుగు పశ్చిమ దేశాల్లో కొన్ని ప్రచార సాధనాలు ఇంకా భారత వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నాయని కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు చెప్పారు.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలలో తప్ప భారత్‌పట్ల [illegible] ప్రచారం చాలా సంతృప్తికరంగా వుందని యువకులతో "ముఖాముఖీ" కార్యక్రమంలో ఆయన చెప్పారు.

సోవియట్, ఆసియా దేశాల్లో, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో భారత్‌పట్ల న్యాయంగా వ్యవహరించడమేకాక విశ్వాసంగా, అవగాహనతో ఉన్నాయన్నారు. పై నాలుగు పశ్చిమదేశాల్లో కూడా భారత వ్యతిరేక ప్రచారం కొన్నివర్గాలకే పరిమితమై వుందన్నారు.

సమాజంలో అనేక [illegible] రాజకీయేతర యువజన ఉద్యమం దేశంలో రావాలన్నారు.

గ్రామీణ ప్రజలను విజ్ఞానవంతుల్ని చేసే వ్యవస్థగా యువజనోద్యమానికి ప్రభుత్వ సాయం తప్పక ఉంటుందన్నారు.

నలుపుతెలుపు చాలు

ప్రస్తుత దశలో రంగుల టెలివిజన్ ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా లేమని సాధ్యమైనంత ప్రాంతంలో నలుపు తెలుపు టెలివిజన్‌లు ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని అన్నారు. మామూలు టి.వి. కంటే రంగుల టెలివిజన్ రెండున్నర రెట్లు ఎక్కువ ఖరీదుంటుంది.

వాణిజ్యప్రసారాల ఆదాయం

రేడియో టెలివిజన్‌లలో వాణిజ్య ప్రసారాలపై వచ్చే ఆదాయం ఇంతవరకు భారత్ [illegible] వెళ్ళేది. కానీ ఇకనుంచి ఇది ప్రత్యేక నిధికిపోతుంది. ఆకాశవాణి టెలివిజన్‌ల విస్తరణ కొరకు ఆ నిధులు వినియోగిస్తారు.

జోహార్లు

(1 వ పేజీ తరువాయి)

ప్రసాద్ ప్రజల ఉద్రేకాలను, ఆశయాలను వివరించారు. సభలో ఒరిస్సా మాజీ గవర్నర్ శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్, రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. పున్నయ్య, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, శాసనసభ్యులు శ్రీ వి. హెచ్. వి. వి. మూర్తిరాజు, శాసనమండలి సభ్యుడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శ్రీ ఎం. వెంకటనారాయణ, పరిశ్రమల మంత్రి శ్రీ జనార్దనరెడ్డి ఆదితరులు ప్రసంగిస్తూ వారితో తాము కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేశారు.

ఈ సందర్భంగా తీసుకరాబడిన సావనీరును కేంద్ర నౌకా రవాణా, పునరావాస శాఖ స్టేట్ మంత్రి శ్రీ [illegible] విడుదలచేశారు.

శ్రీ కె. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

నిధి కమిటీ

హైదరాబాదు, మే 6

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ వచ్చే సెప్టెంబరులో హైదరాబాదులో కీ॥ శే॥ దామోదరం సంజీవయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

లాల్‌బహదూర్ స్టేడియం సమీపంలో వున్న [illegible] మున్సిపల్ కార్పొరేషన్ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

సంజీవయ్య స్మారకార్థం [illegible] ఒక నిధిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన వున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు పత్రికలవారికి తెలిపారు.

తన అధ్యక్షతన దామోదరం సంజీవయ్య స్మారకనిధికి ట్రస్టీబోర్డును నేడిక్కడ నియమించడం జరిగిందని, శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య ఉపాధ్యక్షురాలుగాను, మంత్రులు, నాల్గురు ఇతర సభ్యులు శాసన సభ్యులు, ఇతరులతోసహా మొత్తం 12మంది సభ్యులు ఇందులో వుంటారని ఆయన చెప్పారు.

ఈ కమిటీలో ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి, [illegible] అభివృద్ధి బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. నరసప్ప, మత్స్యశాఖ మంత్రి శ్రీ మునిస్వామి, న్యాయమూర్తి శ్రీ పున్నయ్య, శ్రీ యం. భీమన్న, శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ (యం.పి.) శ్రీ పట్టాభి రామారావు (యం. పి.) వి. హెచ్. ఆర్. ఎ. వి. మూర్తిరాజు (యం.యల్.ఎ.) కె. శ్రీరామచంద్రమూర్తి సభ్యులుగా వుంటారు.

సభలు సమావేశాలు

ఈ నెల 9 వ తేదీ సాయంకాలం 6 గంటలకు [illegible] కవితాగోష్ఠి జరుగుతుంది.

గమనిక

నిన్నటి పత్రిక మొదటి పేజీలో భారత్-పాక్ చర్చలకు సంబంధించిన శీర్షికక్రింద రాష్ట్ర కార్మిక మంత్రి వార్త ప్రచురించబడింది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాం.

—సం॥

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

